# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
శుక్రవారం 17, మార్చి 2023 16 పేజీలు


## రేబిస్ వ్యాధి రహితంగా రూపుదిద్దాలి

- సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



16లో...

## ఏజెన్సీలో..

# ఇల్లిచ్చు





2లో..

**భద్రాచలం, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం రాష్ట్రమంతా ఒక తీరుగా నడుస్తుంటే .. భద్రాచలం పట్టణంలో మాత్రం వాటికి విరుద్ధంగా నిత్య వివాదస్పదంగా నడుస్తుంది. పట్టణంలో 2018వ సంవత్సరంలో వేలాది మంది లబ్ధిదారులు డబుల్‌బెడ్‌రూంల ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం సర్వే చేసి అర్హుల లిస్టును రెవెన్యూ అధికారులు తయారు చేశారు. అర్హత కలిగిన వారి జాబితా నిర్మాణం పూర్తి అయిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లకు పదింతలు ఉండడంతో ఇండ్లను కేటాయించడంలో అనేక వివాదాలు తలెత్తాయి. ఇట్టి పరిస్థితులను అదునుగా తీసుకుని అధికార పార్టీ నాయకులు, అధికారులు చేతివాటం ప్రదర్శించారని, అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న వారికే ఇండ్లు కేటాయించారని అనేక విమర్శలు తలెత్తాయి.

- భద్రాద్రిలో శాంతిభద్రతల సమస్యలుగా మారుతున్న డబుల్‌బెడ్ రూంలు
- ఏజెన్సీ నిబంధనల ప్రకారం గిరిజనులకే కేటాయించాలంటున్న జిల్లా అధికారులు
- అర్హత కలిగిన ప్రతి పేదవాడికి కేటాయించాలంటున్న ప్రజా సంఘాలు
- డబుల్‌బెడ్‌రూం కేటాయింపులపై మౌనం పాటిస్తున్న స్థానిక ఎమ్మెల్యే
- పేదవాడి ఆశలను ఆసరా చేసుకుని దండుకుంటున్న నాయకులు
- సుమారు 5 శాతం ఉన్న గిరిజనులకే మొత్తం డబుల్‌బెడ్‌రూంలు అంటున్న అధికారులు
- మిగతా 95 శాతం ఉన్న గిరిజనేతరుల పరిస్థితి ఏంటి ..?



## ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

# ప్రారంభం

- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 35 కేంద్రాల్లో 8542 మంది హాజరు
- ఖమ్మం జిల్లాలో పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ మధుసూదన్
- మొదటిరోజు 569 మంది విద్యార్థులు గైర్హాజరు





16లో..

## వసతి గృహంలో..
# బియ్యం మాయం

- రామవరం ఎస్సీ పోస్టు మెట్రిక్ హాస్టల్‌లో 24 క్వింటాళ్ల బియ్యం హాంఫట్
- సంక్షేమాధికారే అసలు సూత్రధారి.?
- ఇదేమిటని ప్రశ్నించిన వారికి భారీగానే ముడుపులు
- పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం : జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి అనసూర్య

కొత్తగూడెం, మార్చి 16 – ప్రభాతవార్త: ఏంటండి... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వసతి గృహాల్లో వరుసగా బియ్యం మాయం అవుతోంది... మొన్నటి వరకు పాల్వంచలోని గురుకులంలో, ఇప్పుడు రామవరం ఎస్సీ పోస్ట్



2లో...



16లో...

## రూరల్‌లో తమ్మినేని విస్తృత పర్యటన

9లో...



## ఇంటి పన్ను, పంపు పన్నులను ఆన్‌లైన్లో చెల్లించండి

- ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి

# ఏజెన్సీలో ఇళ్ల చిచ్చు

(మొదటి పేజీ తరువాయి..)

తదనంతరం మరొక 250 ఇండ్లను కేసిఆర్ కాలనీలో 117 ఇండ్లు, ఐటిడిఏ వెనుక ప్రాంతంలో ఉన్న మనుబోతుల చెరువు వద్ద 133ల డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు నత్తనడకన సాగినవి. భద్రాచలం పట్టణంలో డబుల్‌బెడ్‌రూం నిర్మాణాలకు ప్రభుత్వ భూమి అందుబాటులో లేకపోవడంతో ఉన్న స్థలాలలోనే అపార్టుమెంట్‌ల పద్ధతిలో డబుల్‌బెడ్‌రూంలు నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. అయితే డబుల్‌బెడ్‌రూంలకు కేటాయించిన నిధులు అపార్టుమెంట్ విధానంలో నిర్మించడానికి సరిపోకపోవడంతో నిర్మాణాలు చేపట్టిన గుత్తేదారుడు చేతులెత్తేసాడు. నిర్మాణం మధ్యలో ఆగిపోయిన డబుల్‌బెడ్‌రూంలు అసాంఘిక కార్యకలాపాలకు, పశువుల గొట్టాలుగాను మారి శిథిలావస్థకు చేరుకుంటున్నాయని సాక్ష్యాధారాలతో సహ ప్రజాసంఘాలు, పత్రికలు జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధులను కేటాయిస్తూ త్వరిత గతిన డబుల్‌బెడ్‌రూం నిర్మాణాలు పూర్తి చేయాలని సంక్రాంతి కానుకగా జనవరి 02,2023వ సంవత్సరం నాడు లాటరీ పద్ధతి ద్వారా లబ్ధిదారులకు కేటాయించి వారికి డబుల్‌బెడ్‌రూం అప్పజెప్పాలని జిల్లా వ్యాప్తంగా ఆదేశించారు. ప్రత్యేక నిధులతో గుత్తేదారు ఎట్టకేలకు కేసిఆర్ కాలనీలోని 117 డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేశారు. ఐటిడిఏ వెనుక భాగంలో ఉన్న మనుబోతుల చెరువులో నిర్మిస్తున్న 133 డబుల్‌బెడ్‌రూంలను మరొక నాలుగు మాసాలు సమయం పట్టేటట్లు ఉండడంతో రెవెన్యూ అధికారులు తమ వద్ద ఉన్న దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితాను తయారు చేశారు. కానీ ఐటిడిఏ పీవో, జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం ఏజెన్సీ నిబంధనలు పాటిస్తూ గిరిజన జాతికి సంబంధించిన వారికి మాత్రమే డబుల్‌బెడ్‌రూంలు కేటాయించాలని, గిరిజనేతరులకు ఎవ్వరికి అర్హుల జాబితాలోకి తీసుకోవద్దని ఆదేశించడంతో అర్హత కలిగిన 117 మంది గిరిజనుల జాబితాను సిద్ధం చేసి గ్రామసభ ద్వారా రెవెన్యూ అధికారులు స్థానిక ఎమ్మెల్యే సమక్షంలో పంపిణీకి సిద్ధపడ్డారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్లకు అర్హత కలిగిన వచ్చిన ఎస్సీ, బీసీ, మైనార్టీ, ఓసీ అభ్యర్థులు రాష్ట్రంలో ఎక్కడా లేని నిబంధనలు ఒక భద్రాచలానికే వర్తిస్తాయా ..? అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామసభలను అడ్డుకున్నారు. పరిస్థితి తీవ్రస్థాయికి చేరుకోవడంతో స్థానిక ఆర్డీవో రత్నకళ్యాణి జోక్యం చేసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి సమస్యను పరిష్కరిస్తామని, డబుల్‌బెడ్‌రూం కేటాయింపు కార్యక్రమాన్ని నిలిపివేశారు. ఆనాటి నుండి నేటి వరకు డబుల్‌బెడ్‌రూంల సమస్య పట్టణంలో ఉద్రిక్తతలకు గిరిజనులకు, గిరిజనేతరులకు మధ్య ఆజ్యం పోసింది.

**-అర్హత కలిగిన ప్రతి పేదవాడికి డబుల్‌బెడ్‌రూం కేటాయించాలంటున్న ప్రజాసంఘాలు**

భద్రాచలం పట్టణంలో ప్రభుత్వం ప్రకటించిన డబుల్‌బెడ్‌రూం నిర్మాణాలలో అర్హత కలిగిన ప్రతి పేదవాడికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని అనేక పర్యాయాలుగా ప్రజాసంఘాలు ఆందోళన చేస్తూనేఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొంతిళ్ళు లేని వారు కానీ, అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న వారు కానీ, గుడిసెల్లో నివసిస్తున్న వారు కానీ, దారిద్ర్య రేఖకు దిగువన ఆదాయం కలిగి ఉన్న వారు కానీ, అయ్యి ఉండి తెలంగాణ రాష్ట్రంనకు చెందిన వారై .. కుటుంబంలో ఒక్కరికి డబుల్‌బెడ్‌రూం కేటాయించాలని నిబంధనలు ప్రకటించారు. అదేవిధంగా డబుల్‌బెడ్‌రూం కేటాయించడంలో గ్రామాలలో ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం, మైనార్టీలకు 7 శాతం, మిగిలిన వారికి 43 శాతం కేటాయించాలని, పట్టణ ప్రాంతాలలో ఎస్టీలకు 6 శాతం, ఎస్సీలకు 17 శాతం, మైనార్టీలకు 12 శాతం, మిగిలిన వారికి 65 కేటాయించాలని పేర్కొన్నారు. కానీ భద్రాచలంలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిబంధించిన విరుద్ధంగా 1/70 యాక్ట్‌ను నిబంధనలను బూచిగా చూపిస్తూ ఉన్నతాధికారులు నూటికి నూరు శాతం ఎస్టీలకే కేటాయించాలని ఆదేశించడంపై ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో అర్హత కలిగిన గిరిజనులతో పాటు ఎస్సీ, బీసీ, మైనార్టీ, ఓసీ కులాలకు డబుల్‌బెడ్‌రూంలు కేటాయించాలని లేని పక్షంలో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరిస్తున్నారు.

**-డబుల్‌బెడ్‌రూం కేటాయింపులపై మౌనం పాటిస్తున్న స్థానిక ఎమ్మెల్యే**

భద్రాచలం పట్టణంలో డబుల్‌బెడ్‌రూంల నిర్మాణం నుండి లబ్ధిదారుల ఎంపిక వరకు మౌనం పాటిస్తూ వస్తున్న స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్యపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డబుల్‌బెడ్‌రూం కేటాయింపుల విషయంలో ఎమ్మెల్యే వైఖరి స్పష్టం చేయాలని కమ్యూనిస్టు పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. సాక్షాత్తు ఎమ్మెల్యే సమక్షంలోనే గ్రామసభలో నూరు శాతం డబుల్‌బెడ్‌రూంలను గిరిజనులకు కేటాయిస్తుంటే సుమారు 80వేల జనాభా ఉన్న గిరిజనేతరులకు అన్యాయం జరుగుతున్నప్పటికి ఎమ్మెల్యే మౌనం పాటించడంపై ప్రజాసంఘాలు, కుల సంఘాలు, కమ్యూనిస్టులు .. ఎమ్మెల్యే వైఖరి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మహిళా సంఘాలు పట్టణంలో అన్ని కులాలు, మతాలు, ఓట్లు వేస్తేనే మీరు ఎమ్మెల్యేగా గెలుపొందారని, ఒక్క గిరిజన ఓట్లతోనే గెలుపొందలేదని, నిరుపేద గిరిజనేతరులకు న్యాయం చేస్తారా .. లేదా .. అని ప్రశ్నిస్తున్నారు.

**-పేదవాడి ఆశలను ఆసరా చేసుకుని దండుకుంటున్న నాయకులు**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డబుల్‌బెడ్‌రూంల కేటాయింపుల్లో స్థానిక అధికార పార్టీ నాయకులు, అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. భద్రాచలంలో వీరితో పాటు ప్రతిపక్షాలకు చెందిన కొంతమంది నాయకులు డబుల్‌బెడ్‌రూంల ఇండ్లను ఇప్పిస్తామని, నేను చెపితేనే మీకు ఇండ్లు వస్తాయని, ఆల్ రెడీ మీ పేర్లు తుది జాబితాలో చేర్పించానని, అనేక మంది నుండి రూ.50వేల నుండి రూ.1 లక్ష వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేదవాడి అవసరాన్ని ఆసరాగా చేసుకుని డబ్బులు దండుకుంటున్న ఈ కేటుగాళ్ళపై పూర్తి స్థాయి విచారణ జరిగితే ఒక భద్రాచలంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా అనేక వాస్తవాలు వెలుగులోకి వస్తాయని మహిళా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో లబ్దిదారుల జాబితాలో ఉండి లక్ష రూపాయలు ప్రజాప్రతినిధులకు చెల్లించి లాటరీలో వాళ్ళ పేరు లేకపోయే సరికి ఆ ప్రబుద్ధుల ఇంటి ముందే బైఠాయించి ఆందోళనకు దిగిన సంఘటనలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతూనే ఉన్నాయి.

**-అర్హత కలిగిన ప్రతి పేదవాడికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలి ..**

**-సీపీఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్**

భద్రాచలం పట్టణంలో సుమారు 80వేల జనాభా పైబడి నివసిస్తుండగా డబుల్‌బెడ్‌రూం కేటాయింపుల్లో పట్టణంలో సుమారు 5 శాతం కలిగి ఉన్న గిరిజనులకే 100 శాతం కేటాయించడంపై సుమారు 95 శాతం ఉన్న గిరిజనేతరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొదటి దశగా కేటాయించిన 117 ఇండ్లతోనే ఆగ్రహావేశాలకు లోనయిన ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు, రెండవ దఫా కేటాయించబోయే 133 గృహాలను కూడా గిరిజనులకే కేటాయించాలని, వారి జాబితాను సిద్ధం చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం తెలియడంతో కమ్యూనిస్టు పార్టీలతో పాటు ప్రజాసంఘాలు ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. భద్రాచలం గతంలో ఒక గ్రామంగా ఉండేదని, అప్పట్లో గిరిజన కుటుంబాలు పదుల సంఖ్యలో కూడా ఉండేవి కాదని, కాలక్రమేణా భద్రాచలం అటు గిరిజనులు, ఇటు గిరిజనేతరులు షెటిలర్‌లతో పట్టణ స్థాయిలో ఎదిగిందని, దశాబ్దాల తరబడి, గిరిజన, గిరిజనేతరులు అన్నదమ్ముల వల్లనే కలిసి మెలిసి భద్రాచలంలో జీవనం సాగిస్తున్నామని, అధికారుల ఒంటెద్దు పోకడ నిర్ణయాల వల్లన స్నేహపూర్వక వాతావరణం చెడిపోయి ఘర్షణ వాతావరణం కల్పిస్తుందని, దీని వలన శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని సీపీఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో 1/70 నిబంధనలు అమలులో ఉన్నవని, అక్కడెక్కడా లేని నిబంధనలు ఒక్క భద్రాచలం పట్టణంలోనే డబుల్‌బెడ్‌రూంల విషయంలో గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు స్నేహపూర్వక వాతావరణంలో అమలు చేయాలని, వీటి వలన ఘర్షణలు తలెత్తే విధంగా అధికారులు నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు. భద్రాచలం పట్టణంలో నివసించే గిరిజన, గిరిజనేతర పేదవాళ్ళకు, ప్రతి ఒక్కరికి డబుల్‌బెడ్‌రూం కేటాయించే విధంగా అధికారులు ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించిన 2016 డబుల్‌బెడ్‌రూంల నిర్మాణాలను సత్వరమే ప్రారంభించి ముందుగా పట్టణంలో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న ప్రతి పేదవాడికి కేటాయించి అనంతరం, బయట వారికి అవకాశం కల్పించాలని కోరారు.

**-ప్రశాంతంగా వాతావరణంలో ఘర్షణ వాతావరణం సృష్టించవద్దు**

భద్రాచలంలో అనాదికాలంగా నివసిస్తున్న సొంతిళ్ళులేని ప్రతి పేదవాడికి కులమతాలకు అతీతంగా డబుల్‌బెడ్‌రూం ఇండ్లను కేటాయించాలని సీపీయం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో స్నేహపూర్వంగా గిరిజన, గిరిజనేతరులు సోదరభావంతో జీవనం సాగిస్తున్న భద్రాచలం పట్టణంలో డబుల్‌బెడ్‌రూంలు, కేటాయింపులు ఒకే వర్గానికి కేటాయించడం వలన ఘర్షణ వాతావరణం నెలకొందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన శాతాల వారిగా కేటాయింపు ప్రకారం గిరిజన, గిరిజనేతరులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని అధికారులను కోరారు. అదేవిధంగా జిల్లా అధికారులు, సంక్షేమ పథకాలను అమలు చేసేటప్పుడు ఏజెన్సీ చట్టాలు గుర్తుకువస్తున్నాయని, అదేవారు కేటాయించదలుచుకున్నప్పుడు చట్టాలు గుర్తుకురావడం లేదని ఆరోపించారు. గోదావరి ముంపు కాలనీ వాసులకు చట్టాలతో సంబంధం లేకుండా డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయిస్తామని చెప్పే అధికారులు తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్‌రూంలు కేటాయించడంలో ఏజెన్సీ చట్టాలు ఎలా అడ్డం వస్తున్నాయని ప్రశ్నించారు. అధికారులు సహృదయ భావంతో ఇండ్లు లేని పేదవారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించే దిశగా ఆలోచించాలని కోరారు.

## వసతిగృహంలో బియ్యం మాయం...

(మొదటి పేజీ తరువాయి..)

మెట్రిక్ వసతి గృహంలో... ఇలా తరచూ బియ్యం హాంఫట్ అవుతున్న సంఘటనలను మనకు వినిపిస్తూనే ఉన్నాయి.. అయితే ఈ బియ్యం మాయం కావడానికి పెద్ద పెద్ద పందికొక్కులు వాటిని నాశనం చేస్తున్నాయేమో అని తెలియని వారు అనుకుంటే పొరపాటేనండోయ్.. ఎందుకుంటే ఈ బియ్యం మాయం కావడానికి అసలు కారణం అధికారులేనండోయ్.. ఎందుకంటే అధికారులకు వచ్చే జీతాలు సరిపోవడం లేదు. మందు, విందుకు, పార్టీలకు అలవాటు పడిన వారు అక్రమ సంపాదన వైపు తొంగి చూస్తున్నారు. అందుకే నిరుపేద విద్యార్థులు ఆశయం పొందుతున్న వసతి గృహాల్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యం పిల్లల కడుపుకొట్టి మరి బయట విక్రయించుకొని సంపాదించుకుంటున్నారు. అయితే ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని గుర్తించిన వారు బయట చెప్పకుండా ఉండేందుకు సదరు అధికారి అక్షరాలా లక్షా 50 వేలు లంచంగా ముట్టజెప్పినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి..

కొత్తమున్సిపాలిటీ పరిధిలోని రామవరం షెడ్యూల్ కులాల పోస్టు మెట్రిక్ బాలుర కళాశాల వసతి గృహంలోంచి బియనయం మాయమవుతున్నాయి. ఈ సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వసతి గృహంలో ఉంటున్న 130 మంది విద్యనభ్యసిస్తున్నారు. వారికి వండి పెట్టాల్సిన 24 క్వింటాళ్ల బియ్యాన్ని హాస్టల్ సంక్షేమాధికారి రామనర్సయ్య బుధవారం తెల్లవారు జామున ఆటోలో బయటకు తరలించారు. బియ్యం సంచులను సంక్షేమాధికారి ఇంటితో పాటు మొత్తం మూడు చోట్ల దించినట్లు తెలుస్తోంది. ఈ విషయం బయటికి పొక్కడంతో సదరు అధికారులు కొందరు మీడియా మిత్రులకు రూ.1.50 లక్షలు ముట్టజెప్పినట్లు తెలిసింది. ఆయన మరో వసతి గృహం బాధ్యతలు కూడా చూస్తుండటం విశేషం. అయితే గతంలో కూడాపలు విమర్శలు రాగా... ఖమ్మం టూటౌన్ స్టేషన్‌లో సదరు అధికారిపై కేసు నడుస్తున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా సదరు అధికారి గతంలో విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసినట్లు కూడా పలు విమర్శలు వస్తున్నాయి. దీంతోపాటు నకిలీ సర్టిఫికెట్లను సమర్పించి ప్రమోషన్ పొందినట్లు పలువురు చెప్పున్నారు. అయితే ఇంత పెద్ద మొత్తంలో సన్నబియ్యం మాయం కావడంపై అధికారులు పూర్తి యాక్షన్ తీసుకోవాలంటూ పలువురు కోరుతున్నారు.

**- పూర్తి విచారణ జరిపించి యాక్షన్ తీసుకుంటాం : దాసరి అనసూర్య, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి**

సన్నబియ్యం మాయమైన విషయం మా దృష్టికి వచ్చింది. అయితే ఈ విషయంపై పూర్తి విచారణ జరిపించి నివేదికలను కలెక్టర్‌కు అందిస్తాం. అదే విధంగా బియ్యం మాయమైన విషయంలో వసతిగృహం సంక్షేమాధికారి హస్తం ఉంటే యాక్షన్ తీసుకుంటాం. మెమో జారీ చేయనున్నట్లు తెలిపారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం శాఖా పరమైన చర్యలు తప్పవు. ఈ విషయమై సదరు సంక్షేమాధికారి రామనర్సయ్యను వివరణ కోరేందుకు ఫోన్‌చేయగా.. ఆయన ఎలాంటి సమాధానం ఇవ్వకుండా కాల్ కట్ చేయడం కొసమెరుపు.



## కెఎల్ ఆదర్శ జీవి

**సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

ఖమ్మం, ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సీపీఎం సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కొండపల్లి లక్ష్మీ నర్సింహారావు(కెఎల్) ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయ సాధనలో నడవడమే మనం ఆయనకిచ్చే నిజమైన నివాళి అని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన కెఎల్ 12వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధిగా రాష్ట్ర అభివృద్ధికి కెఎల్ చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, బండి రమేష్, మాదినేని రమేష్, బండి పద్మ, యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో భారీ వర్షం... చల్లబడిన వాతావరణం

**కామేపల్లి, మార్చి 16 (ప్రభాతవార్త):** బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కామేపల్లి మండలంలో గురువారం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, చలిగాలులతో వేసవిలో భారీ అకాల వర్షం కురిసింది. దీంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఎండవేడితో ప్రజలు ఉపశమనం పొందారు. మరోవైపు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మిరప, యాసంగి వరి పంటలకు



ఈ వర్షం నష్టం చేయడంతో ఆందోళన చెందుతున్నారు. వర్షం కారణంగా విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో వినియోగదారులు,



వ్యాపారులు, ప్రజలు అవస్థలకు లోనైయ్యారు. చలి గాలులతో పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఇబ్బందులు పడ్డారు.

# 58, 59 జీఓల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు, మార్చి 16, ప్రభాతవార్త:** అనేక సంవత్సరాలుగా సమస్యలలో ఉండి సరైన ధృవపత్రాలు లేని వారు, హక్కులు లేని వారి ఇబ్బందులను తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుని పట్టాలను పంపిణీ చేస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. గురువారం కల్లూరులో జీవో 58, 59 ఇండ్ల స్థలాల పట్టాలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 120 గజాలలోపు భూమిని నిరుపేదలకు జీఓ 58 ద్వారా హక్కు పొందవచ్చన్నారు. బుణాలు కూడా పొందవచ్చన్నారు. అనేక ఏళ్ళుగా ఇబ్బందులను మేమంతా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళామన్నారు. కట్ ఆఫ్ తేదీ గతంలో 2014 సంవత్సరం ఉండగా దానిని 2020కి పెంచి ఊరటనిచ్చిందన్నారు. 120 గజాలకు మించి ప్రభుత్వం నిర్ణయించిన వారికి జీఓ 59 మేరకు దరఖాస్తులు చేసుకున్న వారికి



వర్తిస్తుందని అన్నారు. ఈ రెండు 58, 59 జీవోలను ప్రభుత్వం పొడిగించిందన్నారు. 58 క్రింద 452, 59 క్రింద 1361 మంది దరఖాస్తులు చేసుకోగా ఇప్పటి వరకు డబ్బులు చెల్లించారన్నారు. స్వార్థం కోసం నిరుపేదలను కొంత మంది రెచ్చగొట్టి ఉసిగొల్పుతున్నారన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా డ్రా సిస్టం ద్వారా పారదర్శకంగా డబుల్ బెడ్రూం ఇళ్ళను ఇస్తుందన్నారు. ఇతర మండలాల అధికారులు వచ్చి విచారణ చేసి అసలైన నిరుపేద లబ్ధిదారులను గుర్తించామన్నారు. ఖాళీ స్థలాలను గుర్తించి ఆందోళన చేస్తున్న వారికి ఇళ్ళను కేటాయిస్తామన్నారు. ప్రభుత్వ డబ్బుతో నిర్మితమైన ఇళ్ళపై మా జోక్యం లేదన్నారు. రాజకీయ విలువలు లేనివారు కొంత మంది ప్రభుత్వ కార్యక్రమాలకు ఆటంకం కల్గిస్తున్నారన్నారు. తప్పుడు పద్దతులలో ఆందోళనలు చేస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆందోళన చేస్తున్న వారిలో ఇళ్ళు పొందలేని వారికి న్యాయబద్ధంగా వస్తాయని, రూ. 3 లక్షలు పథకంలో స్పెషల్ కోటాలో ఇస్తామన్నారు. గత ప్రభుత్వాలు ఉన్న సమయంలో జేసిబిలు, ప్రొక్లెయిన్లతో కూలగొట్టే ప్రయత్నం చేయడం, పేదలను భయపెట్టడం చేసిన పరిస్థితులు ఆ రోజుల్లో ఉండేవన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీఓ సూర్యనారాయణ, తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిడిఓ రవికుమార్, కల్లూరు ఏసిపి ఆంజనేయులు, సిఐ కరుణాకర్, కల్లూరు ఎస్సై రఘు, జడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, ఎంపిపి బీరవల్లి రఘు, పాలెపు రామారావు, లక్కినేని రఘు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# కొమరారం,బోడులను మండలాలుగా ప్రకటించాలి

**టేకులపల్లి,(ప్రభాతవార్త):** కొమరారం, బోడు మండలాలుగా ప్రకటించి ఇల్లందును రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలని న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవునూరి మధు డిమాం డ్ చేశారు. గురువారం బోడు రైతువేదికలో ఇల్లందు డివిజన్ నాయకులు చింతా ఉదయ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. అదివాసి గిరిజులు అధికంగా నివసించే ప్రాంతాలను మండాలుగా ప్రకటించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, మండలాల సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు కలసి రావాలని పిలుపు నిచ్చారు. న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో




బోడులో ఈ నెల 29,30న వాలీబాల్, ఏప్రిల్ 1న కొమరారంలో మహిళ కబడ్డీ క్రీడలు జరుపనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బోడు కొమరారం ప్రారం సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులతో పాటు న్యూడెమోక్రసి డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరావు, కల్లి వెంకటేశ్వర్లు, బోడు , కొమరారం మండల సాధన కమిటి కన్వీనర్లు నరసింహారావు, వి. మోతిలాల్, నాయకులు రామచంద్రు, కోటిలింగం, పునెం కోటయ్య, గొగ్గెల రాజు, సీతారాములు, మూడు మాలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన ఎంపీడీవఓ



**కామేపల్లి, మార్చి 16 (ప్రభాతవార్త):** కామేపల్లి మండలం సాతానిగూడెంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరం నిర్వహణ, సిబ్బంది పనితీరు, గ్రామస్తుల హాజరు, కంటి అద్దాల పంపిణీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. అందరికీ కంటి వెలుగులు అందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి. నాగమణి, పల్లె దవాఖానా డాక్టర్ ఉస్మాన్, ఆస్తాల్మిక్ ఆఫీసర్ సంపూర్ణ, పంచాయితీ కార్యదర్శి, డిఅవో రవీందర్, వైద్య సిబ్బంది రేణుకరాణి, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## గాలిదుమారానికి నెలకొరిగిన వృక్షాలు



**డోర్నకల్,మార్చి16,(ప్రభాతవార్త):** గత రెండు రోజుల నుండి వాతావరణం పూర్తిస్థాయిలో చల్లబడగా దానిలో భాగంగా గురువారం సాయంత్రం గాలివానతో కూడిన రాళ్లవాన కురువడంతో మున్సిపాలిటి పరిధిలోని మున్నేరువాగు శివాలయం ప్రాంతంలోని డోర్నకల్-మహబూబాబాద్ ప్రధానరహదారిపై నెలకొరిగాయి. దీంతో ప్రయాణికులకు, వాహనదారులకు తీవ్రఅంతరాయం ఏర్పడింది. అకాలంగా వస్తున్న గాలివానలకు చెట్లతోపాటు రైతులు సాగుచేసిన పంట, మామిడితోటలు కూడా పూర్తిగా నెలమట్టం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

# నేరాలు-దారుణాలు

## పిడుగుపాటుకు దూడ మృతి



**కారేపల్లి, (ప్రభాతవార్త), మార్చి 16:** సింగరేణి మండలం సూర్యాతండాలో గురువారం సాయంత్రం పిడుగుపాటుకు గురై దారావత్ రవికి చెందిన ఆవుదూడ మృతి చెందింది. మండలంలో ఉరుములు మెరుపులతో అకాలవర్షం కురిసిన క్రమంలో పిడుగు పడి ఆవుదూడ మృతి చెందింది.

## ప్రతి ఎకరానికి నీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయం



**పెనుబల్లి, మార్చి 16, ప్రభాతవార్త:** నాగార్జున సాగర్, ఎన్ఎస్‌పి జలాలు సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు మండలాల్లోని ఆయకట్టులకు అందక పంటలు ఎండిపోతున్నాయని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దృష్టికి రైతులు తీసుకురాగా, హుటాహుటిన అధికారులతో పంట పొలాలను పరిశీలించి, అధికారుల సమన్వయ లోపాలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకునే విధంగా జిల్లా మంత్రి, కలెక్టర్ సమక్షంలో రివ్యూను నిర్వహించి, రాష్ట్ర జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ నాగేంద్రకుమార్ తదితర సంబంధిత డిఈలు, ఏఈలతో మూడు రోజుల పాటు మండలాలలో పంట పొలాలను పరిశీలించి, తక్షణ చర్యలతో నీటి విడుదల చేయగా, పంట పొలాలకు నీరు అందక స్థానికంగా పర్యవేక్షణ చేస్తున్న పెనుబల్లి మండల డిఈ రామారావు, ఎఈ కిరణ్‌లను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గురువారం లంకాసాగర్ వద్ద కలిసి వివరాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అధికారుల వలన జరిగిన సమన్వయ లోపాలను సరిచేసి పంట పొలాలకు నీళ్ళు విడుదల చేయడంతో పూర్తి స్థాయిలో పంట పొలాలకు నీరు అందే వరకు అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షణ చేస్తున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. రైతులు అధికారులకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా లంకాసాగర్ గ్రామంలో పలువురు రైతులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## టిఎన్‌జిఓ కల్లూరు యూనిట్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కల్లూరు, మార్చి 16, ప్రభాతవార్త:** టిఎన్‌జీవో అధ్యక్షులు అఫ్జల్ హాసన్ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా గురువారం కల్లూరులో టిఎన్‌జీఓ కల్లూరు యూనిట్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీఓ సూర్యనారాయణ, తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిడిఓ రవికుమార్, కల్లూరు ఏసిపి ఆంజనేయులు, సిఐ కరుణాకర్, కల్లూరు ఎస్సై రఘు, జడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, ఎంపిపి బీరవల్లి రఘు, పాలెపు రామారావు, లక్కినేని రఘులతో పాటు టిఎన్‌జీవో యూనిట్ అధ్యక్షులు వజీరుద్దీన్, కార్యదర్శి పిఎస్. పాల్, పుల్లయ్య, నరేష్, స్టాలిన్, షేక్ అన్వర్, బి. కవితతో పాటు వివిధ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ శౌరి

**కామేపల్లి, మార్చి 16 (ప్రభాతవార్త):** కామేపల్లి మండలం జగన్నాథ్‌తండాలో కంటి వెలుగు శిబిరాన్ని పంచాయితీ సర్పంచ్ అజ్మీర శౌరి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామస్తులు ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుదీప్, సూపర్‌వైజర్ నరేందర్‌నాయక్, ప్రమీల, వసుంధర, రమణమ్మ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




## తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్ ఔదార్యం

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్ గురువారం తన మాతృమూర్తి సల్ల సోమమ్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా కూనవరం రోడ్డులోని సరోజిని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా వృద్ధాశ్రమానికి వాషింగ్‌మిషన్‌ను వృద్ధాశ్రమ నిర్వాహకురాలు సరోజినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ నరసింహారావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగు నిత్యాన్నదాన పథకానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరంకు చెందిన తాళ్ళపూడి అప్పారావు రూ.50వేల విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ కత్తి శ్రీనివాస్, దేవస్థాన ఇన్స్‌పెక్టర్ కే.రామిరెడ్డిలకు అందజేశారు. గురువారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన అప్పారావు దర్శనానంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## జనచైతన్య యాత్రకు వేలాదిగా తరలిరాండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఈ నెల 20వ తేదీన దుమ్ముగూడెం మండలంలో సీపీయం పార్టీ ఆధ్వర్యంలో జరిగే జనచైతన్య యాత్రకు వేలాదిగా కార్యకర్తలు, ప్రజలు కదిలిరావాలని ఆ పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మారాయిగూడెం గ్రామంలో ఆ గ్రామజనరల్ బాడీ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడుతూ .. జనచైతన్య యాత్రలో సీపీయం నాయకులు తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపీ మిడియం బాబురావు, పోతునేని సుదర్శన్, తదితర నాయకులు హాజరవుతారని జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక సర్పంచ్ టీ.తిరుపతిరావు, సున్నం వెంకటేశ్వర్లు, ఎస్.యదమయ్య, యర్రయ్య, సోయం భూపతి, తదితర నాయకులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ త్రాగునీరుపై అధికారులను నిలదీత

**-దుమ్ముగూడెం మండల సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలు సమావేశం దృష్టికి**




దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండలంలోని మారుమూల గ్రామాలు, శివారు గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందట్లేదని పలువురు ప్రజాప్రతినిధులు సర్వసభ్య సమావేశం దృష్టికి తీసుకువెళ్ళారు. దుమ్ముగూడెం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రేసులక్ష్మి అధ్యక్షతన గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీరు సక్రమంగా అందడం లేదని, అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. అలాగే గర్భిణీ స్త్రీలకు పీహెచ్‌సీలలో న్యూట్రిషన్ కిట్లు ప్రభుత్వం అందిస్తుందని పీహెచ్‌సీ వైద్యాధికారి సమావేశం దృష్టికి తీసుకుని వెళ్ళారు. మండలంలోని మన ఊరు .. మన బడి కార్యక్రమం ద్వారా 27 పాఠశాలలు ఆధునికరిస్తున్నట్లు ఎంఈవో సున్నం సమ్మయ్య సమావేశం దృష్టికి తీసుకువెళ్ళారు.

**-మహిళా ప్రజాప్రతినిధులకు ఆటల పోటీలు**

మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మహిళా ప్రజాప్రతినిధులకు మండల పరిషత్ మహిళా ఉద్యోగులకు ఎంపీడీవో చంద్రమౌళి ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులుగా నాలుగు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసి 5వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఈ ఆటల పోటీలను నిర్వహించారు. కబడ్డీ, తాడు ఆట, వీల్ ఛైర్ తదితర ఆటలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ముత్యాలరావు, ఈజీఎస్ ఏపీవో సుకన్య, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకు ఘననివాళి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహసభ, వాసవి క్లబ్, భద్రాచలం వారి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 122వ జయంతి పురస్కరించుకుని ఉదయం 11 గంటలకు భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్, జిల్లా మహాసభ కోశాధికారి చింతల వినోద్‌కుమార్, మహాసభ భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జి ఉడతా నగేష్‌కుమార్, వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి రేపాక శ్రీనివాస్, నాళ్ళ సాయిచంద్, శ్రీరాం సునీల్, కొప్పురావూరి వెంకట పుల్లారావు, కొదుమూరి బాబీ, రమణారెడ్డి, తోకల నాగేశ్వరరావు, మొబగాపు ఆనంద్, జ్ఞానేంద్ర, దిలీప్, అల్లాడి పాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలంలో టిడిపి సీనియర్ నాయకులు కంభంపాటి సురేష్‌కుమార్ ఇంటి దగ్గర మొదటి సభ్యత్వం సురేష్‌కి ఇచ్చి ఇంటింటికి తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ అబ్జర్వర్ రాజునాయక్, కొండపల్లి రామచంద్రయ్య, ప్రేమ్చంద్, ఇమామ్ ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. తెలంగాణకు సంక్షేమ పథకాలు అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనని, తెలంగాణలో తెలుగుదేవం పార్టీ పూర్వవైభవం కోసం అందరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల అధ్యక్షులు షేక్ అజీమ్, కార్యదర్శి తాలూరు చిట్టిబాబు, సీనియర్ నాయకులు కొడాలి శ్రీనివాస్, ఖమ్మంపాటి సురేష్, కుంచాల రాజారాం, కోనేరు రాము, చుక్కమ్మ, శశిధర్, అడ్వకేట్ రాంబాబు, రామకృష్ణ, ప్రవీణ్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి మృతి

సారపాక ప్రభాతవార్త:

సారపాకలోని రిక్షాకాలనీకి చెందిన ఓ వ్యక్తి గురువారం ఉదయం తన ఇంటిలోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కటుంబ కలహాలతో రిక్షా కాలనీకి చెందిన ఏడుకొండలు(30) గురువారం తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు అతనిని గమనించే సరికే అతను మృతిచెందాడు. మృతుడు సారపాకలోని ఐటీసీ పీఎస్‌పీడీలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. మృతుని తమ్ముడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ సంతోష్ కేసు నమదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గోదావరి ఒడ్డున మొసలి మృతి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండల పరిధిలోని నాగినేని రెడ్డిపాలెం గ్రామ శివారు గోదావరి నది ఒడ్డు తీరాన ఓ మొసలి కళేబరాన్ని స్థానికులు గుర్తించారు. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో గురువారం ఉదయం అటవీ శాఖ అధికారులు వచ్చి మొసలి కళేబరాన్ని స్వాధీనం చేసుకున్నారు. కాగా ఈ మొసలి ఎందుకు చనిపోయింది అనే కారణాలు తెలియాల్సి ఉంది.

## ట్రాక్టర్ కిందపడి డ్రైవర్ మృతి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:


ట్రాక్టర్ తోలుతున్న డ్రైవర్ అదుపుతప్పి ట్రాక్టర్ కిందపడి తీవ్రగాయాలు పాలై చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. నాగినేని ప్రోలు గ్రామ శివారు నందు బుధవారం గ్రావెల్ తోలుతున్న ట్రాక్టర్‌పై నుండి బూర్గంపహాడ్‌కు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మహేష్(33) అదుపుతప్పి పడిపోవడంతో తీవ్ర గాయాలు కావడంతో అతనికి చికిత్స నిమిత్తం భద్రాచలం వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుని భార్య సంధ్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. అతని భార్య సంధ్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ సంతోష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పిడుగుపాటుకు 20 మేకలు మృతి

**-సుమారు రూ.2లక్షలు నష్టం**

చర్ల ప్రభాతవార్త:

చర్ల మండల పరిధిలోని మామిడిగూడెం గ్రామంలో పిడుగు పాటుకి 20 మేకలు మృతి చెందాయి. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తుఫాను ప్రభావంతో ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి వర్షం గురువారం సాయంత్రం కురిసింది. రోజువారీ కార్యక్రమంలో భాగంగా మేకలను మేపడానికి వెళ్లిన మేకల కాపరి వర్షం పడుతుండటంతో ఇంటికి పయనమయ్యాడు. గ్రామ సమీపంలోని పొలాల్లో ఓ చెట్టుదగ్గర మేకల మంద తలదాచుకున్నాయి. ఒక్కసారిగా చెట్టుపై పిడుగుపడటంతో అక్కడ ఉన్న మేకల్లో సుమారు 20 మేకలు మృతిచెందాయి. వీటిలో కొన్ని గొర్రెలు ఉన్నాయి. వీటి విలువ రూ.2లక్షలు ఉంటుందని వాటి యజమానులు కారం లక్ష్మయ్య, కారం వీరస్వామి, కారం శంకర్రావు, కొండ్రు నాగయ్య, శ్యామల, లక్ష్మీలు తెలిపారు. మేకలు మృతి విషయం తెలుసుకున్న పశు వైద్యాధికారి పోస్టుమార్టం నిర్వహించి మృతికి గల కారణాలను ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లారు.



# రైతులను అపహాస్యం చేస్తే సహించం



**బోనకల్, మార్చి 16, ప్రభాతవార్త :**
రెండు రోజుల క్రితం మండలంలో పర్యటించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి సాగర్ నీరు అందక ఎండిపోయిన మొక్కజొన్న పంటలను పరామర్శించి ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యాలు చేశారు. మండలంలో రాజకీయ దుమారం చెలరేగింది. బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బంధం శ్రీనివాసరావు సోషల్ మీడియాలో ఆళ్ళపాడు రైతులని అపహాస్యం చేస్తూ మాట్లాడిన మాటలను స్దానిక రైతులు తీవ్రంగా ఖండించారు. గురువారం ఆళ్ళపాడు గ్రామంలో తొటకూర వెంకటేశ్వర్లు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న రైతులు మంద రాజ్యం మాట్లాడుతూ.... తాను 5 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తే 4ఎకరాలు సాగర నీరు అందుకే ఎండిపోయిందని ఆమె అన్నారు. బంధం శ్రీనివాసరావు వాస్తవాన్ని పరిశీలించి మాట్లాడాలని రైతులపై విమర్శలు చేయడం తగదని... విమర్శలు చేస్తే ముందు అతను రైతుబిడ్డ కాదని, ఆత్మ పరిశీలన చేసుకోవాలని మండిపడ్డారు. రైతుల బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతులంటే బంధం శ్రీనివాసరావుకు అంత చులకనా అని మందా రాజ్యం ప్రశ్నించారు. రైతులపై అభాండాలు వేయడం సరికాదని అన్నారు. అనంతరం మాట్లాడిన రైతు కలసాని నాగేశ్వరరావు తాను 25ఎకరాలు మొక్కజొన్న సాగు చేసినట్లు తెలిపారు. అందులో సాగర్ నీరందక 15ఎకరాలు పూర్తిగా ఎండిపోయిందన్నారు. బంధం శ్రీనివాసరావు వ్యాఖ్యాలు సరైనవి కాదంటూ ఇంట్లో కూర్చొని కారు కూతలు కూయడం కాదు దమ్ముంటే వచ్చి ఎండిన మొక్కజొన్న పంట చేలను పరిశీలించాలన్నారు. రైతు కుటుంబంలో పుట్టి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే వెంటబడి మహిళలే కొడతారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో లేకపోయినా పొంగులేటి ఎండిపోయిన మొక్కజొన్న పంటలను పరిశీలించేందుకు వచ్చారు. మరి బాధ్యతాయుతమైన ప్రజా ప్రతినిధులుగా ఉన్న మీరు ఏనాడైనా ఎండిపోయిన పంటలను సాగర్ నీటి సమస్యను పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. మొక్కజొన్న చేలు ఎండిపోయాయో లేదో చూపిస్తాం క్షేత్ర పర్యటనకు రావాలంటూ సవాల్ విసిరారు.

***– వ్యవసాయం అంటే తెలియిని వాళ్ళ మాట్లాడటం విడ్డూరంగా ఉంది... రాపల్లి గ్రామ సర్పంచ్ మందాడపు తిరుమలరావు***

పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎండిపోయిన మొక్కజొన్న పంటలను చూడటానికి వచ్చి రైతులతో పంటలు ఎండి పోవటానికి గల కారణాలను తెలుసుకున్నారని, పకృతి కరుణించి ప్రాజెక్టులు నిండా నీళ్ళు ఉన్నా వాటిని సక్రమంగా రైతులకు నీలం అందించలేక చేతులేత్తెసిన ప్రభుత్వం ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు వచ్చిన పొంగులేటిని, నష్టపోయిన రైతులను అవహేళన చేస్తూ సోషల్ మీడియా వేదికగా మాజీ టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీరును ఆయన తీవ్రంగా ఎండగట్టారు. వ్యవసాయ అంటే తెలియని వాళ్ళు రైతులను కించపరిచే విధంగా మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. శ్రీనివాసరెడ్డి పై అవాక్కులు చవాక్కులు పేల్చడం కాదు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఏ ప్రజా ప్రతినిదికైనా, మంత్రికైనా ప్రగతి భవన్‌లో ఉందా అంటూ ఆయన ప్రశ్నించారు. ప్రగతి భవన్‌లో సీఎం ఏది అనుకుంటే అదే నడుస్తుంది. తప్ప రెండోది వినేది లేదని అన్నారు. సీజన్ ప్రారంభం కంటే ముందుగానే అధికారులకు కాల్వల మరమ్మత్తులకు నిధులు కేటాయించి ఉంటే ఈ సమస్య తలెత్తి ఉండేదా అన్నారు. స్దానిక ప్రజాప్రతినిధులు సీఎంఆర్ఎస్ చెక్కులు, పరామర్శలు తప్ప ప్రజా సమస్యలు ఏనాడన్నా పట్టించుకున్నారా అంటూ మండిపడ్డారు.

***– పదవులు ఆశించి అన్నం పెట్టే రైతన్నను అవహాసం చేస్తే తగిన గుణపాఠం తప్పదు : ఉమ్మినేని కృష్ణ***

రైతుల ఆకాశం చేస్తూ మాజీ అధ్యక్షుడు మాట్లాడిన తీరును ఉమ్మినేని కృష్ణ తీవ్రంగా ఖండించారు. నువ్వునీ వ్యక్తిత్వం ఏంటో మండలంలో అందరికి తెలుసునని ప్రతిదానికి చందాలు వసూలు చేస్తూ దందాలు చేస్తూ గురువారం పార్టీని ఈ స్దితికి తీసుకొచ్చింది. నువ్వు కాదా అంటూ తీవ్రస్దాయిలో విరుచుకుపడ్డారు. మీ గ్రామంలో 2గంటలు పొంగులేటి ర్యాలీ పెట్టి రూ. 6లక్షలు వసూలు చేసింది. నిజం కాదా.. లేకుంటే మా కుటుంబం రోడ్డున పడి ఆత్మహత్య చేసుకునే పరిస్దితి ఏర్పడుతుందని కలబొల్లి మాటలు చెప్పి తీసుకుంది. నిజం కాదా అని అన్నారు. కమల్‌రాజుని మండలంలోనికి అడుగుపెట్టనివ్వకుండా మొదట్లో అడ్డుకుంది. నువ్వు కదా అంటూ తీవ్రస్దాయిలో ధ్వజమెత్తారు. పదువులు ఆశించి అన్నం పెట్టే రైతన్నను అపహాస్యం చేస్తే రానున్న రోజుల్లో వారే మీకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాపల్లి సర్పంచ్ మందాడపు తిరుమలరావు, ఉమ్మినేని కృష్ణ, జానకిపురం సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, తోటకూర వెంకటేశ్వర్లు, బోయినపల్లి మురళజ, బంధం తిరుపతిరావు, గొడుగు కృష్ణ, ఆళ్ళ మురళి, కొరివి సురేష్, నరేష్, రైతులు మందా రాజ్యం, కలసాని నాగేశ్వరరావు, ఆళ్ళ వెంకటరమణ, మర్రి అప్పారావు, మల్లాది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వసతిగృహాలల్లో శుభ్రత పాటించాలి

### -రెడ్యాల గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఆర్డివో



**మహబూబాబాద్ రూరల్,మార్చి16,ప్రభాతవార్త:**
ప్రభుత్వ వసతిగృహాలలో శుభ్రతపాటించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇతర పౌష్టిక ఆహార పదార్థాలను ఇవ్వాలని మహబూబాబాద్ రెవిన్యూ డివిజన్ అధికారి కొమురయ్య తెలిపారు. గురువారం మండలంలోని రెడ్యాల గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను తహశీల్దారు నాగభవానితో కలసి పరిశీలించారు. అనంతరం వసతిగృహాలల్లో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతిగదిని శుభ్రపరిచి విద్యార్థులను క్రమశిక్షణతో ఉండేవిధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని, ప్రతివిద్యార్థి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యలో విజయం సాదించాలని కోరారు. అలాగే వసతిగృహాలలో ఉన్న వంటసామాగ్రి గదులతోపాటు మంచినీరు అందించే ప్రదేశాన్ని పాఠశాల పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఈ విద్యాసంవత్సరంలో పదొవతరగతి విద్యార్థులు ముందంజలో ఉండాలని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు వి.వీరాసింగ్, ఉపాద్యాయులు బి.వెంకన్న, కాంతారావు, సత్తార్, డి.మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు.

### ప్రశాంతంగా కొనసాగుతున్న

## ఇంటర్మీడియెట్ పరీక్షలు

**మహబూబాబాద్,మార్చి16,ప్రభాతవార్త:**
మహబూబాబాద్ జిల్లా అంతటా ఇంటర్మీడియెట్ పరీక్షలు సజావుగా కొనసాగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణరావు తెలిపారు. గురువారం మాట్లాడుతూ.. ద్వితీయ సంవత్సరానికి జరిగిన పరీక్షల్లో మొత్తం అభ్యర్థులు 5328కి గాను 4973మంది విద్యార్థులు హాజరయ్యారని, 355మంది విద్యార్థులు గైర్హజరయ్యారని, 93.3శాంతి మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలి

**మరిపెడ,మార్చి16,ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పెంచాలని ఎంపిడివో ధన్‌సింగ్ గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం మండలంలోని చింతలగడ్డ గ్రామపంచాయతీ నర్సరీలను పరిశీలించి సిబ్బందికి పలుసూచనలు చేసి మాట్లాడారు. ప్రతి మొక్క 3,4ఫీట్లు ఉండేలా పెంచాలన్నారు. వేసవిలో ఎండలు విపరీతంగా కొడుతున్నందున మొక్కలచుట్టూ గడ్డితీయకుండా రోజు విడిచి రోజు నీరు పోయాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీరామకృష్ణ తదితరులు ఉన్నారు.




## మహిళా సమాఖ్య నాయకురాలు తమ్మారపు తులసమ్మ మృతి



**బోనకల్, మార్చి 16, ప్రభాతవార్త :**
మండలంలోని గోవిందాపురం (ఎల్) గ్రామంలో సీపీఐ అనుబంధ సంఘం, తెలంగాణ మహిళా సమాఖ్య నాయకురాలు తమ్మారపు తులసమ్మ (60) గుండెపోటుతో గురువారం మృతి చెందారు. మృతదేహాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సీపీఐ నందిగామ ఏరియా కార్యదర్శి వల్లకొండ బ్రహ్మాం, పీఏసీఎస్ చైర్మన్ మాదినేని వీరభద్రం, ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, సీపీఎం నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, ఆయా పార్టీ నాయకులు తమ్మారపు బ్రహ్మాం, ఎనిగండ్ల మురళి, కళ్యాణపు నాగేశ్వరరావు, గరిడేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## చర్మవ్యాధితో బాధపడుతున్న బాలునికి ఆర్థిక సాయం



**బోనకల్, మార్చి 16, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని మేఘశ్రీ హాస్పిటల్స్‌లో గత 15రోజులుగా అరుదైన చర్మవ్యాధితో బాధపడుతూ వైద్యం పొందుతున్న ప్రశస్తరత్నంకు శ్రీ సాయితేజ ఫెర్టిలైజర్స్ యాజమాన్యం యార్లగడ్డ రమేష్ రూ. 5వేలు ఆర్థిక సాయంగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.... ఆపదలో ఉన్న వారికి సాటి మానవులుగా చేయూత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో తన వంతుగా ఆర్థిక సాయాన్ని అందజేశారన్నారు. ప్రతి ఒక్కరూ కష్టకాలంలో ఉన్న వారికి తమకు చేతనైనంత సాయం అందజేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేఘశ్రీ హాస్పిటల్స్ యాజమాన్యం సాధనపల్లి ఆమర్నాథ్, ఆకెన పవన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో రైతు కళ్ళలో కన్నీళ్ళు

**బోనకల్, మార్చి 16, ప్రభాతవార్త :**



అకాల వర్షంతో రైతుకు కన్నీళ్లు సర్పంచ్ మర్రి తిరుపతి ం ా వ ు ఆళ్ళపాడు మొక్కజొన్న రైతులకు అకాల వర్షం కన్నీళ్ళు మిగిల్చింది. నిన్న, మొన్నటి వరకు సాగర్ కాల్వ నీళ్ళు రాక నానా ఇబ్బందులు పడి నీళ్ళకు ఏదో రకంగా నీళ్ళు పెట్టుకొని పర్వాలేదనే సమయంలో ఈ ఆకాల వర్షానికి రైతులు గురువారం గాలి, వానలకు మొక్కజొన్న నేల మట్టం అయింది. రైతులకు ఆకాల వర్షం కన్నీళ్ళు మిగిల్చింది. దీనికి ఎంతో చింతిస్తున్నాము. ప్రభుత్వం మొక్కజొన్న రైతులను ఆదుకొని అధికారులు స్పందించి రైతులకు నష్టపరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కోరారు




## విద్యుత్ లైన్‌కు అంతరాయం కలిగిస్తే కేసులు నమోదు

**-మహాముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్**

మహాముత్తారం, మార్చి 16, ప్రభాతవార్త



11కేవి విద్యుత్ లైన్‌కు అంతరాయం కలిగిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని మహాముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్ హెచ్చరించారు. గురువారం పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా మహాముత్తారం, వజినేపల్లి గ్రామాల్లో ఎస్ఐ సుధాకర్ సిబ్బందితో కలిసి గ్రామ ప్రజలతో మాట్లాడారు. ఎవరైనా సరే విద్యుత్ లైన్‌కు ఇబ్బంది కలిగిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు సంచరించినట్లయితే సమాచారం ఇవ్వాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. గుడుంబా, గుట్కా, గంజాయి, గేమింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మావోయిస్టులకు ఎవరూ కూడా సహకరించ వద్దని అన్నారు. ఈకార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ ఏసి మంజుల, పోలీస్, సిఆర్‌పిఎఫ్ జవానులు పాల్గొన్నారు.

## గట్టుమల్లు కుటుంబానికి జడ్పీ చైర్‌ఫర్సన్ చేయూత

కాటారం, మార్చి 16, ప్రభాతవార్త



మండలంలోని దామెరకుంట గ్రామానికి చెందిన కనుకుంట్ల గట్టుమల్లు ఇటీవలే మృతి చెందగా జడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ సూచనల మేరకు పరామర్శించారు. బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్ సోదరుడు జక్కు దినేష్ బాధిత కుటుంబానికి 50కిలోల బియ్యంను అందజేశారు. వారివెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## దివ్యాంగుల బస్‌పాస్ మేళా

మరిపెడ,మార్చి16,ప్రభాతవార్త:

దివ్యాంగులు బస్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ బస్‌డిపో మేనేజర్ జె.విజయ్ అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎంఈవో కార్యాలయ ఆవరణలో దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌మేళాను నిర్వహించి బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన సదరంసర్టిఫికెట్, ఆధార్‌కార్డు,పాస్‌ఫోటో ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్,నభి,వెలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీకేజీ వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

**-ఆదివాసీ సేన రాష్ట్ర నాయకులు, జిల్లా కన్వీనర్ ఊకే రవి**

ములకలపల్లి, మార్చి 16 ప్రభాతవార్త:



టీఎస్‌పీఎస్‌సీలో అసిస్టెంట్ ఇంజనీర్, టీపీవో, వెటర్నరీ సర్జన్ పరీక్షల ప్రశ్నాపత్రం లీకైన వ్యవహారంలో ఖచ్చితంగా ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని, ఈ విషయంపై ఎందుకు మాట్లాడటంలేదని, ఈ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని ఆదివాసీ సేన రాష్ట్ర నాయకులు, జిల్లా కన్వీనర్ ఊకే రవి గురువారం డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రమేయం లేకుండా ఇలా జరిగే వీలులేదన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిందితుల వెనుక ఎవరున్నా కఠినంగా శిక్షించాలని, గతంలో జరిగిన గ్రూప్-2 పరీక్షల్లో కూడా అవకతవకలు చోటుచేసుకున్నాయని గుర్తుచేశారు. ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల్లో కూడా పేపర్ లీకైనట్లు ముందే అందరికీ తెలిసే జరిగిందనే అనుమానం కలుగుతుందని, వీటికి కారకుడైన ప్రవీణ్‌కు గ్రూప్-1లో 150కి 103 మార్కులు రావడంతో అనుమానం కలుగుతుందన్నారు. ఇది ఒక పథకం ప్రకారం ఉండు ప్రణాళికతోనే జరిగి ఉంటుందని, తెలంగాణలో నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలపై ప్రస్తుతం నమ్మకం పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజీనామా చేయాలని, తెలంగాణ కోసం కొట్లాడిన నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, హడావుడిగా వేలాది ఉద్యోగ నోటిఫికేషన్లు వేసి నిరుపేద నిరుద్యోగ అభ్యర్థులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఏదేమైనా ఈ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి కారకులను కఠినంగా శిక్షించాలన్నారు.

# ఇంటింటికి సంక్షేమ పథకాలు

**-ఎమ్మెల్యే గండ్ర వెంటకరమణా రెడ్డి**

**-నిజాంపల్లి పెరిక కులస్థుల భవన మంజూరిపై సానుకూల స్పందన**

రేగొండ, మార్చి 16, ప్రభాతవార్త



రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్, సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా పాల్గొని 83మంది లబ్దిదారులకు దాదాపు 83లక్షల పైబడి విలువ గల చెక్కులను అందజేశారు.

-నిజాంపల్లి పెరుక కులస్థులకు భవన మంజూరిపై సానుకూల స్పందన

మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నిజాంపల్లి గ్రామానికి చెందిన సుమారు 50మంది పెరుక కులస్తులు గ్రామంలో భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యేకు వినతిని అందజేశారు. ఈమేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. పెరుక సంఘం గౌరవ అధ్యక్షులు మైదం రవి, నాయకులు కానిగంటి సాంభయ్య, దొంగల రాజమౌళి, అక్కల రమేష్, సందేల మొగిలి, శ్రీనివాస్, చింతం కిరణ్ తదితరులు వినతిని అందించిన వారిలో ఉన్నారు. ఈకార్యక్రమాలల్లో పిఏసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్ రావు, రైతుబంధు జిల్లా కన్వీనర్ మహేందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు మటికు సంతోష్, ఎంపిపి పున్నం లక్ష్మీ-రవి, జడ్పీటీసీ విజయ-ముత్యం, ఎంపిడిఓ జి.సురేందర్, తాసీల్దార్ షర్ఫుద్దీన్, వివిధ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ

కాటారం, మార్చి 16, ప్రభాతవార్త



ప్రణాళిక బద్ధంగా చదివి పరీక్షలు బాగా రాయాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రవణ్ అన్నారు. గురువారం కాటారం మండలకేంద్రంలోని గిరిజన బాలికల పాఠశాల, కళాశాలలో పది విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులను నిర్వహించారు. ధ్యానంతో చదువు పట్ల ఏకాగ్రత పెంచుకోవచ్చుని, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చుని అన్నారు. పరీక్షలు అంటే భయం విడనాడాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు బాగా రాయగలరని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువులో ముందుండాలనే ప్రయత్నంతో పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## బోర్ మరమ్మతులు చేపించిన జడ్పీ చైర్‌ఫర్సన్

**-హర్షం వ్యక్తం చేసిన యాదవ వార్డు వాసులు**

కాటారం, మార్చి 16, ప్రభాతవార్త

కాటారం మండలం గారెపల్లిలో గల యాదవ వార్డు యందు గత కొన్ని రోజులుగా త్రాగునీటి సౌకర్యం లేనందున వార్డు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నట్లు జడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఈమేరకు జడ్పీ చైర్‌ఫర్సన్ తక్షణమే స్పందించి బోర్ మరమ్మతులను చేపించి వార్డు ప్రజలకు త్రాగునీటి కష్టాలను తీర్చారు. దీంతో యాదవ వార్డు వాసులు హర్షం వ్యక్తం చేశారు. జడ్పీ చైర్‌ఫర్సన్‌కు ఈసందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, ఎంపిటీసీ తోట జనార్దన్, చీమల సత్యం, చీమల వంశీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశ్నాపత్రం లికెజీపై సిబిఐ విచారణ జరిపించాలి

**-గ్రూప్-I పరీక్ష రద్దు చేయాలి**

**-టీఎస్ పీఎస్సీ చైర్మన్ రాజీనామా చేయాలి**

**-యెర్రా కామేష్ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**




*కొత్తగూడెం ప్రభాతవార్త :*

టీఎస్ పిఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించి దీని వెనుక ఎవరెవరున్నారో మొత్తం బయటకు తీయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్థూపం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసిస్టెంట్ ఇంజనీర్(ఏఈ) ప్రశ్నపత్రాల లీకేజీలో టీఎస్ పిఎస్సీ త్రీవ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఆశతో ఎదురుచూస్తున్నన్నారని తెలిపారు. హాస్టల్‌లో ఉంటూ, కోచింగ్‌లకు రూ.లక్షలు ఖర్చు చేస్తూ నానా ఇబ్బందులు పడ్డ నిరుద్యోగులకు ఈ ఘటన తీవ్ర నష్టదాయకమని ఆందోళన వ్యక్తం చేశారు. విచారణ కోసం ఏర్పాట్లు చేయబడ్డ సీట్ నిందితులను రిమాండ్‌కు పంపడంతో సరిపెట్టకుండా, నియామకాల విషయంలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన టీఎస్ పిఎస్సీ చైర్మన్, కార్యదర్శి, మొత్తం సభ్యుల పాత్రపై సీబీఐ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీలో టీఎస్‌పీఎస్సీ ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై పలు అనుమానాలను వ్యక్తమవుతున్నాయని తెలిపారు. డిపార్ట్మెంట్ వ్యవహారాలు, పరీక్ష పేపర్లు, కీలకమైన పాస్ వర్డ్ కమిషనర్ లేదా చైర్మన్, సెక్రటరీలకు మాత్రమే తెలుస్తాయని వివరించారు. కానీ సెక్షన్ ఆఫీసర్ ఇంత కీలకమైన పేపర్లను ఫోటో తీసుకున్నడంటే అక్కడ వాటికి భద్రత కల్పించడంలో భాద్యులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించారో అర్థమవతుందని తెలపారు. ఇప్పటికే గ్రూప్-1 పేపర్లు కూడా లీకైనట్లుగా వార్తలు వస్తునందున్న గ్రూప్-1 పరీక్షను రద్దు చేయాలన్నారు. ఈ అక్రమాలకు పాల్పడ నిందితులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, నాగుల రవికుమార్, చెనిగారపు నిరంజన్‌కుమార్, మాలోత్ వీరునాయక్, అల్లకొండ శరత్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం సమ్మక్క సారలమ్మ తల్లి చిన్న జాతరలో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రెటరీ కృష్ణ

*సుజాతనగర్ ప్రభాతవార్త:*

కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలం కొత్త అంజనపురం గ్రామంలో మేడిపల్లిలో శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ తల్లి చిన్న జాతరలో టీపీసీసీ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గ్రామస్తులు ఆలయ కమిటీ వారి ఏడవల్లి కృష్ణకి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి పూజలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడవల్లి మాట్లాడుతూ.. సమ్మక్క సారాలమ్మ తల్లిలను భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తే కోరుకున్న వారికి కొంగు బంగారమై కోరుకున్న కోరికలు నెరవేరుతాయని అమ్మవార్ల దయ ఈ మేడిపల్లి గ్రామప్రజలందరిపై ఉండాలని పిల్లపాపలతో అష్టఐశ్వర్యాలతో ఆయువు ఆరోగ్యాలతో సిరి సంపదలతో ఉండాలని ఏడవల్లి తెలిపారు. అనంతరం ఆలయ నిర్మాణ నిమిత్తం ఆలయ కమిటీ సభ్యులకు రూ.10వేలు విరాళంగా ఇచ్చారు. తదుపరి గ్రామ మహిళలను ఏడవల్లినీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జబ్బా కృష్ణ, కుమారి, దేవరి బలుడు, జబ్బ నాగేషు, రాంబాబు, కుషాల్, బొడ మన్‌సింగ్, సుధరాణి, మల్లీశ్వరి, కృష్ణవేని, రాజా, వెంకటేష్, సమక్క, రాణి, పునమ్మ, నాగ మల్లేష్, రాజశేఖర్, కోటమ్మ, చెన్నమల్లు, ప్రసాద్, భాస్కర్, లత, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు చేపట్టిన ఎస్సై సురేష్

*అశ్వాపురం,మార్చి16,ప్రభాతవార్త.*




అశ్వాపురం సీఐ సీహెచ్ శ్రీనివాస్ ఆదేశాలమేరకు గురువారం ఎస్సై సురేష్ తన సిబ్బందితో కలసి జగ్గారం క్రాస్‌రోడ్డులో వాహన తనిఖీలు నిర్వహించారు. ఆర్‌సి, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్లు లేని వాహన చోదకులకు జరిమానాలు విధించారు.

## ఒంటిపూట బడుల నేపథ్యంలో పిల్లలపట్ల జాగ్రత్త వహించాలి

*అశ్వాపురం,మార్చి16,ప్రభాతవార్త.*

ఒంటిపూట బడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో తల్లిదండ్రులు పిల్లలపట్ల జాగ్రత్త వహించాలని సీఐ సీహెచ్ శ్రీనివాస్ తెలిపారు. మధ్యాహ్నం నుండి గ్రామీణ ప్రాంత పిల్లలు ఈత కోసం గోదావరి, చెరువులకు వెళ్ళే అవకాశాలు వుంటాయని పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ద వహించి అప్రమత్తంగా వుండాలని తెలిపారు.

## జన చైతన్య యాత్ర వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

*ములకలపల్లి, మార్చి 16 ప్రభాతవార్త :*




ఈనెల 16న హన్మకొండలో ప్రారంభమయ్యే సీపీఎం జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు పిలుపునిచ్చారు. గురువారం ములకలపల్లిలోని సీపీఎం పార్టీ కార్యాలయం వద్ద యాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద, కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మత సామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఎం అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 17 నుంచి 29వ తేదీవరకు సీపీఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న జనచైతన్య యాత్రలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, లౌకికవాదులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వూకంటి రవికుమార్, నిమ్మల మధు, గోపగాని లక్ష్మినరసయ్య, మాజీ సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, బొర్రా జోగయ్య, ముదిగొండ రవి, కూరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హరిలాల్ భౌతికకాయానికి తాటి నివాళి

*ములకలపల్లి, మార్చి 16 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని పూసుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భూక్యా హరిలాల్ మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు గురువారం ఆయన నివాసానికి వెళ్లి హరిలాల్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పేటేటి నర్సింహారావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జహీరుద్దీన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలకుర్తి రవి, భూక్యా పత్తిలాల్ తదితరులు పాల్గొన్నారు.






## నూతన పంప్ హౌస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే వనమా


*లక్ష్మీదేవీపల్లి, ప్రభాతవార్త :*



లక్ష్మీదేవిపల్లి మండలం కాల్వ తండా వద్ద నిర్మాణంలో ఉన్న నూతన కిన్నెరసాని జలాల పంప్ హౌస్‌ను గురువారం కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేసి, కొత్తగూడెం పట్టణానికి కిన్నెరసాని జలాల తరలింపులోని జరుగుతున్న అవరోధాలను అడిగి తెలుసుకుని, వెంటనే సమస్యను పరిష్కరించి, పట్టణ ప్రజలకు కిన్నెరసాని జనాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రఘు, లక్ష్మీదేవిపల్లి ఎంపీపీ బాదావత్ సోనా, కౌన్సిలర్లు కోలాపూరి ధర్మరాజు, సర్పంచ్ ఓమ్.జి, మున్సిపల్ టీపీఓ ప్రభాకర్, మున్సిపల్ ఏఈ సాహితి, బిఆర్ఎస్ నాయకులు కొండ స్వామి, పోస్ట్ ఆఫీస్ వాసు, పూర్ణ, రామకోటి, సురేష్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతి అయిన ఓ రైతు మొక్కజొన్న చేను

*ఇల్లందు రూరల్ ప్రభాతవార్త:*



ఇల్లందు మండలంలోని మామిడి గుండాల గ్రామపంచాతీ పరిధిలోని మేడికుంట గ్రామానికి చెందిన తెల్లం రవి అనే రైతు రెండున్నర ఎకరాల యాసంగి మొక్కజొన్న సాగు చేసారు. పంట పండించడానికి రైతు రూ.లక్ష పెట్టుబడితో పంట సాగు చేసాడు. చేతి కందిన సమయానికి రైతు ఎంతో సంతోషదాయకంగా ఉన్నటువంటి సందర్భంలో ఒకే సారిగా గురువారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో భారీగా మంటలు ఎగిసిపడి మొక్కజొన్న చేను అంతా అగ్నికి ఆహుతి అయిపోవడం జరిగినది. రైతు కుటుంబ సబ్యులు కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్నారు.

## నిషేధిత గంజాయి పట్టివేత

*కొత్తగూడెంక్రైం, ప్రభాతవార్త :*

ఖమ్మం ఎక్సైజ్ డిసి జనార్ధన్ రెడ్డి, ఏసీ గణేష్ ఆదేశాల మేరకు రోజువారి వాహన తనిఖీల్లో భాగంగా కొత్తగూడెం లోతు వాగు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ ఎన్ఫోరెన్స్మెంట్ అధికారులకు ఇద్దరు నిందితులు వాహనంతో సహా గంజాయి తరలిస్తూ పట్టుపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లోని సీలేరు నుండి 11.5కిలోల గంజాయిని 50వేలకు కొని హైదరాబాద్ తరలిస్తున్న జనగామ ఖమ్మంకు చెందిన ఇద్దరు యువకులను ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు పట్టకున్నారు. పట్టుకున్న గంజాయి విలువ మార్కెట్‌లో 2.50 లక్షలు ఉంటుందని ఎక్సైజ్ సీఐ శామ్యూల్ జాన్ తెలిపారు. జనగాం చెందిన శశాంక్, ఖమ్మంకు చెందిన సాకేత్ పట్టుబడ్డ వారిలో ఉన్నారు. కొత్తగూడెం ఎక్సైజ్ పోలీసన స్టేషన్‌కు నిందితులను అప్పగించారు. ఈ దాడిలో ఎస్సై ముబషీర్ అహ్మద్, హెడ్ కానిస్టేబుల్ కరీం, బాలు, కానిస్టేబుల్ సుధీర్, వెంకటేష్, హనుమంతరావు, విజయ్ పాల్గొన్నారు.

# మేయర్ కూర్చునే కుర్చీనే కురుస్తుంది.. ఇదేనా అభివృద్ధి..!

**- పొంగులేటి, వారి అనుచరులను విమర్శించే స్థాయి ఉందా మీకు**

**- రోడ్లకు మరమ్మత్తులు చేయడం కూడా అభివృద్ధి అంటారా**

**- డబుల్‌బెడ్ రూమ్ ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసిన కృష్ణచైతన్యకు మాట్లాడే అర్హత లేదు**

**- మీ పార్టీ కార్పొరేటర్లు మాతో టచ్‌లో ఉన్నారు.. తస్మాత్ జాగ్రత్త**

**- విలేకరుల సమావేశంలో నగేష్, జగన్, శ్రీను, చంద్రశేఖర్‌లు**



*ఖమ్మం కార్పొరేషన్, మార్చి 16 ప్రభాతవార్త:*

ఖమ్మంలో అభివృద్ధి జరిగిందని గొప్పలు చెబుతున్న మేయర్ నీరజ కూర్చునే కుర్చీనే కురుస్తుందని, కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన మున్సిపాలిటి, కొత్త బస్టాండ్‌లు వర్షానికి కురవడమేనా అభివృద్ధి అంటే అని ఖమ్మం నగర కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, పెద్ద మునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీను, కొప్పుల చంద్రశేఖర్‌లు ప్రశ్నించారు. గురువారం ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అభివృద్ధిపై చర్చకు సిద్ధమని చెప్పిన మీరే తేదీ, సమయం, వేదిక నిర్ణయించండని చర్చలో పాల్గొనేందుకు సిద్ధమని, మేము చిన్నగా ఉన్నప్పుడే ఖమ్మం అభివృద్ధి జరిగిందని, ఇప్పుడు మీరొచ్చి కొత్తగా చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ప్రజలకు కనీస మౌళిక సదుపాయాలు కల్పించలేని మీరు అభివృద్ధి గురించి మాట్లాడుతుండడం సిగ్గుచేటన్నారు. రోడ్లకు ప్యాచ్లు వేయడం కూడా అభివృద్ధి అంటారా మంత్రి అంటూ ఎద్దేవా చేశారు. మంత్రి హోదాలో ఉండి తన సొంత పార్టీకి చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులకు మాత్రమే ప్రాధాన్య ఇవ్వడం సబబేనా అని ప్రశ్నించారు. స్వతంత్ర్య కార్పొరేటర్లుగా గెలిచిన మమ్మల్ని ఏనాడైనా డివిజన్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు మీరు పిలిచారా.. ప్రజా ప్రతినిధులను సైతం గౌరవించలేని స్థితిలో ఉన్న మీరా పొంగులేటి, వారి అనుచరుల గురించి మాట్లాడేది అంటూ విమర్శించారు. అదేవిధంగా చింతనిప్పు కృష్ణచైతన్య రోడ్డు కాంట్రాక్ల పేరుతో అప్పటి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ అండదండలతో డబ్బులు వసూలు చేసింది, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూళ్లు చేసిన సంగతి మాకు తెలియవు అనుకుంటున్నావా అని ఆరోపించారు. మీ పార్టీకి చెందిన కొంతమంది కార్పొరేటర్లు తమతో టచ్‌లో ఉన్నారని, రాబోయే రోజుల్లో వారు శీనన్న గూటికి చేరడం ఖాయమని, తస్మాత్ జాగ్రత్త మంత్రి అంటూ హెచ్చరికలు జారీచేశారు.

# ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అమరజీవి జయంతి వేడుకలు

*ఖమ్మం కార్పొరేషన్, మార్చి 16 ప్రభాతవార్త:*

ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధంశెట్టి శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఆశయ సాధనకోసం ప్రాణాలర్పించిన గొప్ప వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, ఉప్పు సత్రాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని తన పోరాటపటిమను చాటిచెప్పిన గొప్ప ఉద్యమకారుడని, ప్రేమ, వినయం, సేవ, నిస్వార్థతలు మూర్తిభవించిన స్వరూపమని



తెలిపారు. ఆయన త్యాగనిరతి నేటికి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆర్యవైశ్య కార్పొరేషన్లు వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. మిట్టపల్లి శ్రీనివా సరావు, కొదుమూరు భద్రయ్య, లగడపాటి వెంకటేశ్వర్లు, చేడే జనార్ధన్, భిక్షమయ్య, వెంకట సుబ్బారావు, ఆర్యవైశ్య సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఇంటి పన్ను, పంపు పన్నులను ఆన్‌లైన్లో చెల్లించండి

**- మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి**

*ఖమ్మం కార్పొరేషన్, మార్చి 16 ప్రభాతవార్త:*



నగరంలోని రోటరీ నగర్, ప్రశాంత నగర్‌లో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి గురువారం రెవెన్యూ, ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత కార్పొరేటర్లకు, ప్రజలకు ఇంటి పన్ను, నీటి పన్నులను ఏ విధంగా ఆన్‌లైన్‌లో కట్టవచ్చో స్వయంగా చేసి చూపించారు. బిల్ కలెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు ప్రజలు వారి ఇంటి పన్ను, పంపు పన్నులను ఆన్‌లైన్ ద్వారా ఎలా కట్టుకోవాలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ఎల్‌బీ నగర్‌లో సీసీ రోడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాసరావు, శ్రీనివాస్, డిఈ రంగారావు, ఏఈ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీమంతాలు

*ములకలపల్లి, మార్చి 16 ప్రభాతవార్త :*

ములకలపల్లి ఐసీడీఎస్ సెక్టార్‌లో గర్భిణులకు సీమంతాల కార్యక్రమం గురువారం అధికారులు ఘనంగా నిర్వహించారు. గుడ్‌షప్పర్డ్ సంస్థ ఆవరణలో సూపర్‌వైజర్ సామ్రాజ్యం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 15 మంది గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ముగ్గురు చిన్నారులకు జన్మదిన వేడుకలతో పాటు ఒకరికి అన్నప్రాసన వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు చీరె, జాకెట్, పూలు, పండ్లతో పాటు గాజులు బహుకరించారు. ప్రతి గర్భిణీ కడుపులో బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు పోషకవిలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఎంపీటీసీ శెనగపాటి మెహరామణి, గుడ్‌షప్పర్డ్ సిస్టర్ నిర్మల, ఏఎన్ఎం విజయలక్ష్మితో పాటు సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**- నగర మేయర్ పునుకొల్లు నీరజ**

*ఖమ్మం కార్పొరేషన్, మార్చి 16 ప్రభాతవార్త:*

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశానుసారం ఖమ్మం నగర అభివృద్ధిలో భాగంగా కార్పొరేషన్ పరిధిలో గల 36,46వ డివిజన్‌లో గోళ్లపాడు ఛానెల్‌పై నిర్మిస్తున్న వీధి వ్యాపారుల ప్రాంగణం, చిల్డ్రన్ పార్క్ ఓపెన్ జిమ్ పనులను గురువారం నగర మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ తర్వాత ఖమ్మం నగరం ముందంజలో ఉందన్నారు. నగరంలోని త్రీటౌన్ పట్టణ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న వీధి వ్యాపారుల ప్రాంగణం స్ట్రీట్ వెండర్ మార్కెట్, మహమ్మద్ రజబలి పార్క్ పనులను వేగంగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్‌రావు, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, డిఈ రంగారావు, ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆ సర్పంచ్ భూకబ్జాదారుడు..!!

**- ఎమ్మెల్యే పేరుతో భూదందా..!!**

**- అడ్డొచ్చిన వారిపై వేధింపులు**

**- నా కొడుకు ఆత్మహత్యాయత్నానికి కారకుడు సర్పంచే**

**- నాయకన్‌గూడెం సర్పంచ్ కాసాని సైదులుపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- విలేకరుల సమావేశంలో బాధితుని తల్లిదండ్రులు పోలెబోయిన వెంకన్న, సరోజిని**




*ఖమ్మం, మార్చి 16 ప్రభాతవార్త:*

పట్టా పాస్ పుస్తకం కలిగి గత 15 సంవత్సరాలుగా అనుభవంలో ఉన్నటువంటి భూమిని ఆక్రమించుకునేందుకు దేవాలయం, ఇతర కారణాల పేరుతో నాయకన్‌గూడెం సర్పంచ్ కాసాని సైదులు బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడుతూ అవమానకరంగా నోటికొచ్చినట్లు దూషించి నా కొడుకు ఆత్మహత్యాయత్నానికి కారకుడైన సర్పంచ్‌పై జిల్లా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని నాయకన్ గూడెం గ్రామానికి చెందిన ఉపేందర్ తల్లిదండ్రులు పోలెబోయిన వెంకన్న, సరోజినీలు అన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నాయకన్‌గూడెం గ్రామంలో గత 15 సంవత్సరాలుగా పట్టా పాస్ పుస్తకం కలిగి నాలుగు కుంటల భూమిలో ఇల్లు కట్టుకుందామనుకుంటున్న సమయంలో ఆ భూమిని ఆక్రమించుకునేందుకు ఎటువంటి ఆధారాలు లేకపోయినా సర్పంచ్ కాసాని సైదులు గుడి పేరుతో, ఇతర కారణాలతో బెదిరింపులకు పాల్పడుతూ దౌర్జన్యంగా మహిళలు అని చూడకుండా అసభ్య పదజాలంతో దూషిస్తుండగా ఆ మాటలు భరించలేక మా కొడుకు పోలెబోయిన ఉపేందర్ నా ఆత్మహత్యకు సర్పంచ్ కాసాని సైదులే కారణమని పురుగుల మందు తాగి ఆ వీడియోను సోషల్ మీడియాలో విడుదల చేశాడన్నారు. ప్రస్తుతం ఉపేందర్ ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. దీనంతటికీ కారకుడైన సర్పంచ్‌పై జిల్లా అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకొని అతను అక్రమంగా ఆక్రమించుకున్న భూములను, స్థలాలను గుర్తించి, మా భూమి మీదకు రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఎమ్మెల్యే పేరు చెప్పి ఆయనకు తెలియకుండానే ఇటువంటి ఆక్రమణలకు పాల్పడుతున్నాడని, ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో పోలెబోయిన లింగయ్య, గడ్డం మురళి, బాల్య శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.




## మణుగూరు మున్సిపాలిటీని రద్దు చేసి గ్రామపంచాయతీగా చేయాలి

- ప్రజలకు ఉపాధిహామీ పని కల్పించాలి
- పినపాక ఎమ్మెల్యే ప్రత్యేకదృష్టి పెట్టాలి
- సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొల్లోజు అయోధ్యాచారి



మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16: మణుగూరు మున్సిపాలిటీని రద్దుచేసి గ్రామపంచాయతీగా మార్చాలని, ప్రజలకు ఉపాధిహామీ పని కల్పించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజాపోరుయాత్రలో భాగంగా సీపీఐ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో పర్యటించడం జరిగిందని, అనేకమంది ఇక్కడ పనులు లేక కూలీ పనుల కోసం పినపాక, మంగపేట మండలాలకు వెళుతున్నారన్నారు. బీటీపీఎస్, బీటీపీఎస్ రైల్వేలైన్, సింగరేణి, సీతమ్మసాగర్ ప్రాజెక్టు కరకట్ట వల్ల వ్యవసాయ భూములు కోల్పయారని, పనులులేక అనేక మంది ఇతర ప్రాంతాలకు వెళుతున్నారన్నారు. ప్రజలు ప్రజాపోరు యాత్రలో అనేక వినతులు అందజేశారని, మున్సిపాలిటీని పంచాయతీగా మార్చాలని అన్నిగ్రామాల ప్రజలు కోరుతున్నారన్నారు. మణుగూరు మున్సిపాలిటీని రద్దుచేసి గ్రామపంచాయతీలుగా మార్చి ప్రజలకు వందరోజుల ఉపాధిహామీ పని కల్పిస్తే కూలీ దొరుకుతుందన్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రత్యేకదృష్టి పెట్టాలన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, మున్సిపల్‌శాఖా మంత్రి, సీడీఎంఏ, మహబూబాబాద్ ఎంపీ, పినపాక ఎమ్మెల్యేలను ప్రత్యేకంగా కలిసి వినతిపత్రాలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ పినపాక నియోజకవర్గ కన్వీనర్ సరెడ్డి పుల్లారెడ్డి, ఆర్.లక్ష్మీనారాయణ, మున్నా లక్ష్మీకుమారి, సోందె కుటుంబరావు, జంగం మోహన్‌రావు, అక్కి నర్సింహారావు, రాజబాబు, సత్యనారాయణ, భిక్షంలు పాల్గొన్నారు.

## భద్రతాప్రమాణాలు కీలకం

-మణుగూరు ఏరియా ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16:



సింగరేణి సంస్థలో భద్రతాప్రమాణాలు కీలకమని, పనిప్రదేశంలో ఉద్యోగులు, కార్మికులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మణుగూరు ఏరియా ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా పీవీకాలనీ నందు సివిల్ డిపార్ట్‌మెంట్ విభాగంలో నిర్వహించిన వార్షికభద్రతావారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చిన్నపాటి నిర్లక్ష్యం సైతం పెద్ద ప్రమాదానికి దారితీస్తుందన్నారు. ప్రతిఒక్కరు తప్పనిసరిగా భద్రతాప్రమాణాలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఈ(సివిల్) రాజేంద్రప్రసాద్, ఈఈ(సివిల్) ప్రవీణ్, అజేయ్ తదితరులు పాల్గొన్నారు.

## లాగ్‌బుక్ నిర్వహణపై అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో లాగ్‌బుక్ నిర్వహణ ఆపరేటర్ల బాధ్యత అనే అంశంపై పీకేఓసీ రక్షణ విభాగం ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భారీ యంత్రాల్లో లాగ్‌బుక్ నిర్వహణ ఆపరేటర్లకు ఎంతగానో ఉపయోగపడుతుందని, వోల్వో టిప్పర్, సానీడంపర్, షావెల్స్, మోటార్ గ్రేడర్లు, బుల్డోజర్లు, వాటర్‌స్ప్రింక్లర్, డ్రిల్స్, క్రేన్ నడిపే ప్రతిఒక్క ఆపరేటర్, డ్రైవర్ ఆయా యంత్రాలపై అవగాహన కలిగి ఉండాలని ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జేవీ.రమణ అన్నారు. ప్రతియంత్రం యొక్క వివరాలు లాగ్‌బుక్‌లో నమోదుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీకేఓసీ ప్రాజెక్టు మేనేజర్ మాలోత్ రాముడు, పీకేఓసీ-4 మేనేజర్ డి.శ్రీనివాస్, ఓబీ ఇన్‌చార్జి కల్యాణ్‌రామ్, సేఫ్టీ ఆఫీసర్ లింగబాబు పాల్గొన్నారు.

## ముంపు బాధితులకు గృహవసతి కల్పించాలి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16: పినపాక, భద్రాచలం నియోజకవర్గాల్లోని గోదావరి ముంపు బాధితులకు, ఆదివాసీ, దళిత ఇతర మహిళలకు గృహవసతి కల్పించాలని కోరుతూ గురువారం ప్రగతిశీల మహిళాసంఘం, గోదావరి వరదముంపు బాధితులు, నిరుపేద గృహనిర్మాణ పోరాటకమిటీ ఆధ్వర్యంలో మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిడెం ప్రశాంత్, పెద్దగోని ఆదిలక్ష్మి, సున్నం భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కొండాపురం భూగర్భగని పేడేలు పెంచాలి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భగని కార్మికులకు పేడేల పెంపుదలతో పాటు టెండాల్ యాక్టింగ్‌లు కల్పించాలని కోరుతూ తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం (టీబీజీకేఎస్) మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో గురువారం మైన్‌మేనేజర్ బీరెడ్డి వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రవూఫ్, సీహెచ్‌వీ.రెడ్డి, అశోక్, నాగెల్లి వెంకటేశ్వర్లు, సురేష్, ప్రసాద్, శ్రీనివాస్, పాండురంగయ్య, వెంకటేశ్వర్లు, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మోదీ దిష్టిబొమ్మ దహనం



మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16: మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో వేరువేరుగా మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కేంద్రప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా, కవితపై మోదీ వేదింపుల నేపథ్యంలో పెద్దఎత్తున కార్యకర్తలు తరలివచ్చి మోదీ ప్రభుత్వతీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేంద్రప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా ప్రధానమంత్రి మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పట్టణ కార్యదర్శి బొలిశెట్టి నవీన్, ఆర్.రామిరెడ్డి, ఆర్.వెంకట్‌రెడ్డి, రమాదేవి, ఆవుల నర్సింహారావు, జావిద్‌పాష, ముద్దంగుల కృష్ణ, రుద్ర వెంకట్, రామకోటి, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు సృజన్, యువజన నాయకులు, మహిళలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మణుగూరు-బీటీపీఎస్ వరకు రోడ్డు మరమ్మత్తులు చేయాలి

-సీపీఐ(ఎంఎల్-ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్‌రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16:



మణుగూరు నుంచి బీటీపీఎస్ వరకు ప్రధాన రహదారికి మరమ్మత్తులు వెంటనే చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎంఎల్-ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం స్థానిక ఇఫ్టూ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మణుగూరు నుంచి బీటీపీఎస్ వరకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారిందని, అనేక వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయన్నారు. ప్రతినిత్యం ఈ రహదారి గుండా బొగ్గు, ఇసుక లారీలు పెద్దఎత్తున తిరుగుతుంటాయన్నారు. రోడ్డు అధ్వాన్నంగా తయారైందని, ప్రయాణికులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, నిత్యం ప్రమాదాలతో భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. ఈ సమావేశంలో మణుగూరు, అశ్వాపురం మండలాల నాయకులు ఎండీ.గౌస్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 91మంది హాజరు

అశ్వాపురం,మార్చి16,ప్రభాతవార్త. అశ్వాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయసంవత్సరం పరీక్షలకు 91మంది విద్యార్థులు హాజరైనట్లు కళాశాల ప్రిన్స్‌పాల్ ఎన్ సత్యప్రకాష్ తెలిపారు. ద్వితీయసంవత్సరం చదివిన 94మంది విద్యార్థులలో ముగ్గురు పరీక్షలకు హాజరు కాలేదని తెలిపారు.ఎస్సై సముద్రాల జితేందర్ నేతృత్వంలో బందోబస్తు నిర్వహించి,పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులవద్ద డిజిటల్ వాచ్, బ్లూటూత్,ట్యాబ్‌లు,డిజటల్ పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించి, లేవని నిర్ధారించుకొని ఎగ్జామ్‌హాల్లోకి పంపారు.



# ఆక్రమణలతో అతలాకుతలం..

- బోడు రోడ్డు కూడలిలో రాకపోకలకు నానా ఇబ్బందులు - పట్టించుకునే వారు లేక ఇష్టారాజ్యం
- ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని భయం.. భయం..

ఇల్లెందు, ప్రభాతవార్త : ప్రభుత్వం నిర్ణయించి సైడు డ్రైనేజీలు కట్టినా దానిని దాటి ఆక్రమించడమే కాకుండా ఇష్టారాజ్యంగా అద్దెలకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. దీనిలో నిత్యం రద్దీ ఉండే రహదారిలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇదినియోజకవర్గంలోని టేకుల పల్లి మండల కేంద్రంలోని పరిస్థితి. టేకులపల్లికి ప్రధాన కూడలి బోడు రోడ్డు. ఇల్లెందు సింగరేణి ఏరియాకు తలమానికమైన కోయగూడెం ఉపరితల గని కూడా ఇక్కడే ఉంది. ఇక్కడి నుంచి రోజుకు వందల సంఖ్యలో బొగ్గు రవాణా చేసే లారీలు నిత్యం రాత్రింబవళ్లు తిరుగుతుంటాయి. 10 నుంచి 14, 16 టైర్ల వరకు ఉన్న లారీలు బొగ్గు లోడుతో ఇటు ఇల్లెందు, అటు కొత్తగూడెం, పాల్వంచ లోని కేటీపీఎస్‌కు బొగ్గు రవాణా చేస్తుంటాయి. ఇవే కాకుండా బాడీ లారీలతో కూడా బొగ్గు రవాణా తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలకు రవాణా జరుగుతుంది. అవన్నీ కూడా టేకులపల్లిలోని



బోడు రోడ్డు కూడలి నుంచే వచ్చీ పోతుండాలి. ఎటు చూసినా రోడ్డు విస్తారంగా ఉన్నా, టేకులపల్లిలోని బోడు రోడ్డు సెంటర్ మాత్రం ఆక్రమణలకు గురై ఇరుకై పోయింది. దీనితో నిత్యం తిరిగే లారీల డ్రైవర్లు ఇక్కడి రాగానే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని నడపాల్సి వస్తుంది. రోడ్డు దాటాలన్నా ప్రతి వ్యక్తి కూడా నానాయాతన పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదేంటని అడిగే వారు లేకపోవడానికి కారణాలు రాజకీయ పలుకుబడులు, పెద్దల పెత్తనాలతో ఇష్టారాజ్యంగా రహదారిని అడ్డంగా ఆక్రమించుకుంటూ వ్యాపారాలు కొనసాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదే ప్రాంతంలో కొత్తగూడెం వెళ్లే ఆటోలకు అడ్డా కూడా కావడంతో మరింత ఇరుకై ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. గజానికో ఏకై రూపాయల అద్దె తీసుకుంటూ ఆర్అండ్‌బి, హైవే స్థలాలను ఆక్రమించుకుంటున్నారు. మరోవైపు ఇదే మూలమలుపులో ప్రభుత్వం కరోనా సమయంలో ఏర్పాటు చేసిన పెద్ద ఫ్లెక్సీ బోర్డు, అధికారిక కార్యక్రమాలకు కాకుండా అందరి అవసరాలకు ఉపయోగపడే విధంగా తయారైంది. అది కూడా రహదారికి అడ్డంగా మారింది. అధికారులు గుర్తించి పెద్ద ఫ్లెక్సీ బోర్డును కూడా ఇతర ప్రాంతానికి తరలించాల్సిన అవసరం ఉంది. ఆటోలకు మరో ప్రాంతంలో అడ్డాను ఏర్పాటు చేసి ఆక్రమణలను తొలగించి రహదారిని విస్తరించాల్సిన అవసరం ఉంది. ఈ ఆక్రమణలతో ద్విచక్ర వాహనాలకు పార్కింగ్ స్థలం లేక పోలీసులు తీసే ఫోటోలకు ఫైన్ కట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు కాస్త దృష్టి సారిస్తే ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసిన వారవుతారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లా.. రూ.3 లక్షల పథకమా తేల్చండి

ఇల్లెందు, ప్రభాతవార్త : పేద వర్గాల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలను వేగవంతం చేయాలని, అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇవ్వాలని, ఇంటి స్థలాలు ఉన్న వారికి ఇళ్ల నిర్మాణానికి రూ.3 లక్షల పథకం అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు మిరియాల రంగయ్య డిమాండ్ చేశారు. సీపీఐ ఇల్లెందు పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం విశాల్‌రావు భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార మార్పిడి జరుగుతుంది తప్ప పేదల బతుకుల్లో




మార్పులు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా పేదలకు ఉండేందుకు గూడు, కూడు కల్పించే విషయంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. పేదల పక్షాన అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేయించే విధంగా ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో, మండల పరిధిలో ఇంటింటికి సీపీఐ కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. సీపీఐ ఇంటింటికి కార్యక్రమాన్ని పార్టీ ప్రజా సంఘాల ప్రజలతో మమేకమై విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, పట్టణ, మండల కార్యదర్శులు బంధం నాగయ్య, ఉడుత ఐలయ్య, వడ్ల శ్రీనివాస్, శంషుద్దీన్, బొప్పిశెట్టి సత్యనారాయణ, బజారు ఆంజనేయులు, వళి, బంటు యాదగిరి, బొల్లి కొమరయ్య, జంగంపల్లి మోజెస్, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక ఉత్తర్వులు అందించిన జీఎం

ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియా నుంచి కారుణ్య నియామకాల్లో భాగంగా మెడిక్ ఇన్వాలిడేషన్ అయిన ఇద్దరు కార్మికుల వారసులకు గురువారం జీఎం కార్యాలయంలో జీఎం ఎం.షాలేమురాజు ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణిలోఉద్యోగంరావడం అదృష్టంగా భావించాలని, ప్రతిఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని, భూగర్భ గనుల్లో పనిచేస్తే నైపుణ్యత పెరుగుతుందని, పనిప్రదేశంలో ఎల్లప్పుడూ



రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని, సంబంధిత అధికారులు తెలిపిన రక్షణ సూత్రాలు నిత్యం పాటిస్తూ సంస్థ పురోగాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఉద్యోగంలో చేరిన యువత ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పనిలో నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. సింగరేణిలో ఉద్యోగాలు వారస త్వంగా అందించిన తల్లిదండ్రులను, కుటుంబాన్ని పోషించాలని కోరారు. రామగుండం-1 ఏరియా భూగర్భ గనిలో పనిచేసేందుకు ఇద్దరికి నియామక ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమం లో అధికారుల సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్, ఏజీఎం ఐఈడి ఎం.గిరిధరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి


టేకులపల్లి, ప్రభాతవార్త: మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో నీటి సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్యలు అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీపీ భూక్య రాధ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. పలు గ్రామంలో అంగన్‌వాడీ బిల్డింగ్ నిర్మాణ దశలో ఉనాయని, మరి కొన్ని చోట్ల మొదలు పెట్టాలని వాటన్నింటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో మెను పాటించడం లేదని విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఎంపీపీ ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. హరితహారంలో నాటిన మొక్కలు నీరు లేక ఎండిపోయాయని,పంచాయతీ



కార్మికులు పట్టించుకోవడం లేదనిపిఎసీఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు అన్నారు. ఈ సమావేశం లో తహశీల్దార్ పాషా, ఎంపీడీవో బాలరాజు, ఎంపీవో, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.




## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారిణి



ఇల్లెందు, ప్రభాతవార్త : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటర్ మీడియేట్ ఎడ్యుకేషనల్ అధికారి సులోచనారాణి గురువారం ఇల్లెందు పట్టణంలో జరుగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఆమె వెంట డీఈసీ సభ్యులు యూసుఫ్, సుధాకర్ రెడ్డిలు ఉన్నారు. ఇల్లెందు ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో గురువారం మొత్తం 304 మంది విద్యార్థులకు గాను 44 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. 260 మంది పరీక్షలు రాసినట్లు పరీక్షల చీఫ్ సూపరింటెంట్ ఎండి ఖాసీమ్, డీవో బసవమ్మలు తెలిపారు.

## నరసింహారావుకు నివాళులర్పించిన సీపీఎం నాయకులు



ఇల్లెందు, ప్రభాతవార్త : భారత స్వాతంత్ర్యానంతరం జరిగిన ఎన్నికల్లో కేవీఎల్ నరసింహారావు పీడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారని, మూడు పర్యాయాలు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా కొనసాగిన నరసింహారావు వర్ధంతిని ఇల్లెందులో ఘనంగా నిర్వహించారు. సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో నినదించి అనేక మంది ఎమ్మెల్యేలతో కలిసిన తన ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేసిన ఘనుడని కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక రోజులు ప్రజా పోరాటాలు నిర్వహించిన కేవీఎల్ నరసింహారావు భారత సంగ్రామంలో మొక్కవోని దీక్షతో పనిచేశారని, తెలంగాణ సాయుధ పోరాటాన్ని మహోన్నత దశకి తీసుకెళ్లిన దాంట్లో ఆయన పాత్ర మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అబ్దుల్ నబి, మన్యం మోహన్‌రావు, దరావత్ రాందాస్, సీహెచ్ శ్రీనివాస్, రజియా, రేష్మ, కరిష్మా, ఖాదర్, వలి, బాబా, రాణి, రజిత, గీతాంజలి పాల్గొన్నారు.

## జేకే ఓసీ కోల్‌మైన్ కొత్త ప్రాజెక్టు అనుమతుల కోసం అధికారుల వినతి





ఇల్లెందు, ప్రభాతవార్త : జేకే ఓసీ కోల్ మైన్ కొత్త ప్రాజెక్టు అనుమతుల కోసం ఫారెస్ట్, ఎన్విరాన్మెంట్ అధికారులను సింగరేణి అధికారులు గురువారం హైదరాబాద్‌లో కలిసి విన్నవించారు. సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు జి.వెంకటేశ్వరరెడ్డి, ఇల్లెందు ఏరియా జీఎం ఎం.షాలేమురాజు, జీఎం ఎస్టేట్స్ డీఆర్ ప్రసాద్‌లు హైదరాబాద్‌లోని సంబంధిత కార్యాలయాల్లో కలిశారు. ఫారెస్ట్ అధికారి డాక్టర్ జి.త్రినాథ్‌కుమార్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్, ఎన్విరాన్మెంట్ అధికారి తరుణ్ కథుల, డైరెక్టర్ సైంటిస్ట్ ఎఫ్‌లను కలిసి చర్చించారు. దీనికి అటవీ, పర్యావరణశాఖల అధికారులు సానుకూలంగా స్పందించినట్లు ఏరియా జనరల్ మేనేజర్ తెలిపారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే మెచ్చా

-25 లక్షల సిసిరోడ్డు పనులకు శంఖుస్థాపన-కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీలో పాల్గొన్న ఎంఎల్ఏ మెచ్చా





**దమ్మపేట రూరల్ ,మార్చి16 ప్రభాతవార్త** : బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని, వచ్చే ఎన్నికలలో ప్రజలు బిఆర్ఎస్‌ను దీవిస్తారని అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక మండల కేంద్రంలో పర్యటించి పలు అభివృద్ధి పనులలో పాల్గొన్నారు. ముందుగా మందలపల్లి ప్రకాష్ నగర్‌లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల అంచనాతో సిసిరోడ్డు పనులను ప్రారంబించారు. ఇప్పటి వరకు మందలపల్లి పంచాయితీకి కోటి 45 లక్షల వరకు సిసిరోడ్లకే నిధులు మంజూరు చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణకొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసిన పొట్టి శ్రీరాముల జయంతి వేడుకలలో హాజరయ్యారు. వాసవీ క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం మండల తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్దిదారులకు అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఆసరగా ఉంటూ, మారు మూల పల్లెలను సైతం అభివృద్ధి చేయాలన్నదే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇప్పటికే అనేక పధకాలను ప్రజలు అడగకపోయినా ముందుకు తీసుకువచ్చారన్నారు. ఇటీవలే డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలను మంజూరు చేశారని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ స్వామి, పిఆర్ ఎఇ శ్రీదర్, జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, యంపిపి సోయం ప్రసాద్, వైస్ యంపిపి దారా మల్లికార్జునరావు, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు,దమ్మపేట సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వరరావు, మందలపల్లి సర్పంచ్ మడివి దుర్గ, ఉపసర్పంచ్‌లు దారా యుగంధర్, గారపాటి సూర్య, పామాయిల్ సంఘం డైరెక్టర్ కొయ్యల అచ్యుతరావు, బిఆర్యస్ మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు,అబ్దుల్ జిన్నా, జేమ్స్.మల్కారం సర్పంచ్ రూప్‌సింగ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఐటిడిఏ పిఓ పర్యటన-గిరిజన గ్రామాల సందర్శన





**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** భద్రాచలం ఐటిడిఏ పిఓ పోట్రు గౌతమ్ గురువారం మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో పర్యటించారు. మండలంలోని గోగులపూడి గ్రామంలో హస్తకళ నైపుణ్య క్షేత్రాన్ని సందర్శించారు. అదే విదంగా గుబ్బలమంగమ్మ తల్లి దేవాలయంల వద్ద ఐటిడిఏ నిధుల ద్వారా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించారు. అక్కడ నుండ రెడ్డిగూడెం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు సకాలంలో పౌ ష్టి కా హా రం అందించాలని అన్నారు. ఈ క్రమంలో రెడ్డిగూడెం గ్రామం నుండి సుద్ధగోతుల గూడెం బిటి రోడ్డుకు మరో 230 మీటర్‌ల నిధులను మంజూరి చేస్తానని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పలు సమస్యలపై పిఓకు వినతిపత్రం అందజేశారు. మొద్దులమడ గ్రామ పంచాయతీఓ రాళ్ళవాగు, పెద్దమిద్దె గ్రామాలలో విద్యుత్, త్రాగునీరు ఏర్పాటు చేయాలని, నందిపాడు నుండి గాద్రాల రోడ్డును మరమ్మత్తులు చేపించడానికి నిధులు మంజూరి చేపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ సురేష్‌బాబు, తహశీల్దార్ లూధరన్ విల్సన్, ఎంపిడిఓ విద్యాధర్‌రావు, సిడిపిఓ రోజారాణి, అటవీ రేంజర్ అబ్దుల్ రెహ్మాన్, ఐటిడిఏ డిఇ రామిరెడ్డి, ఎఇ ప్రసాద్, సర్పంచ్‌లు గొంది లక్ష్మణరావు, కంగాల భూలక్ష్మి, యాట మహేశ్వరెడ్డి, ఎంపిఓ సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

# కమ్ముకొస్తున్న గాలివానలు

-రెండురోజులుగా చల్లబడుతున్న వాతావరణం -మామిడి రైతుల్లో మొదలైన ఆందోళన-ప్రతియెటా అకాల వర్షాలతో ఇబ్బందులే



**మహబూబాబాద్ ప్రభాతవార్త:** గత రెండురోజులుగా ఇతర ప్రాంతాలల్లో ఈదురుగాలులతో అకాల వర్షాలు కురువడం, మహబూబాబాద్ ప్రాంతంలో వాతావరణం చల్లబడుతూ చల్లటి గాలులు వీస్తుండడం వలన మామిడి రైతులలో ఆందోళన మొదలైంది. ప్రతియెటా అకాలవర్షాలతో ఇలాంటి ఇబ్బందులే ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మామిడితోటకు పూత,కాత ఉండేవిధంగా రకరకాల మందులు పిచికారి చేసి కంటికిరెప్పలా కాపాడుకుంటూ ప్రతి చెట్టుకు వారినికి ఒకసారి నీళ్లు పోస్తూ కాపాడుకోవడం జరుగుతుందని తీరా చెతికొచ్చే సమయంలో అకాల వర్షాలకు పూత,కాత నెలపాలుకావడంతో తెచ్చిన అప్పులు తీర్చలేక అనేక ఇబ్బందులు పడకతప్పడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మరికొన్ని ప్రాంతాలలో రైతులు వారికి సంబందించిన మామిడితోటలను తోటి కౌలురైతులకు ఎకరాల చొప్పున ఇవ్వడం జరుగుతుంది. ఆ సమయంలో కౌలురైతు తోట యజమానికి ఒప్పందం ప్రకారం పూర్తిస్థాయిలో చెల్లించిన తర్వాత ఇలాంటి పరిస్థితుల్లో ప్రకృతివైపరిత్యాల కారణంగా గాలులు, అకాల వర్షాలు రావడంతో కౌలురైతులకు కూడా కష్టాలు తప్పడంలేదు. ప్రభుత్వం కూడా ఇలాంటి సమయంలో అధికారుల ద్వారా అంచనాలు వేసి పంటనష్టపరిహారం ఇస్తారంటే అధికూడా ఇవ్వకపోవడం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకపోయి అనేకమంది మామిడి కౌలురైతులత ోపాటు మామిడితోట యజమాన్యం కూడా ఆత్మహ త్యలు చేసుకున్న సంఘటనలు ఇతర ప్రాంతా లల్లో అనేకం ఉన్నాయి. ప్రకృతి వైపరిత్యాల కారణంగా మామిడి రైతులతోపాటు కౌలురైతులకు ఇది ఒక శాపం అని చెప్పవచ్చు.




## మండల సమస్యలు పరిష్కరించండి



**దమ్మపేట రూరల్ ,మార్చి16 ప్రభాతవార్త :** స్థానిక మండల కేంద్రంలో అనేక సామాజిక సమస్యలపై ప్రభుత్వం దృష్టిసారించాలని పట్టణానికి చెందిన పలువురు అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావుకి గురువారం వినతి పత్రం అందించారు. ముఖ్యంగా పట్టనంలో బస్టాండ్ నిర్మాణం అయిఉండికూడా నిరుపయోగంగా ఉందన్నారు. వేల కిలోమీటర్ల దూరం నుండి మందలపల్లికి చేరుకున్నాగానీ అక్కడి నుండి దమ్మపేట కు రావడమంటే మామూలు విషయం కాదని పేర్కొన్నారు. ఒక్క ఆర్టీసి బస్సు కూడా బస్టాండ్ కు రాదని ,బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిదంగా కామన్ విద్యార్దులకు ఉన్నత చదువులకొరకు ఇంటర్మీడియేట్, డిగ్రీ కళాశాలలు లేవన్నారు. గ్రామంలో నడిబొడ్డన డివైడర్‌లు ఏర్పాటు చేసినప్పటికీ వాటి ఫలితం ఆశాజనకంగా లేదన్నారు. ఎత్తుగా డివైడర్‌లు నిర్మించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో చిన్నశెటటి సత్యనారాయణ, శ్రీరాముల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## మెరిట్ స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించిన విద్యార్థులు



**దమ్మపేట, మార్చి 16 ప్రభాతవార్త:** ఇటీవల ప్రతిష్మాత్మకంగా నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్షల్లో దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభకనబర్చారు. పాఠశాలకు చెందిన యశ్వంత్, వరుణ్ సందీప్‌లు విజయం సాధించి ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు అర్హత సాదించారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన సభలో ప్రధానోపాధ్యాయులు మస్తాన్ అలీ మాట్లాడుతూ మండలంలోని ఏ హైస్కూల్ విద్యార్థులు స్కాలర్‌షిప్ సాధించని సమయంలో మన ఇద్దరు విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌ను సాధించి మండలం పేరును, మన పాఠశాల పేరును నిలబెట్టారని అన్నారు. ఈ సందర్భంగా ఆ ఇద్దరి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ పాకనాటి శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చెయెద్దు

**మరిపెడ,మార్చి16,ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలని వ్యవసాయ కార్మికసంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వెంటక్‌నాయక్‌తండాలో జరుగుతున్న జాతీయ ఉపాధిహామి పనులను పరిశీలించి మాట్లాడారు. కేంద్రబడ్జెట్‌లో ఉపాధిహామి పథకానికి 30వేల కోట్ల నిధులను తగ్గించడం ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడమేనని విమర్శించారు. ఈ పథకానికి రూ.200కోట్ల నిధులు కేటాయించి ప్రతి కుటుంబానికి 200రోజుల పనిదినాలను కల్పించాలని కోరారు. నేడు జిల్లాకేంద్రంలో జరిగే జనచైతన్యయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ,సుజాత,లాల్య,రమేష్ తదితరులు ఉన్నారు.

# కోతులు బాబోయ్ కోతులు...-హడలెత్తుతున్న ప్రజలు

కారేపల్లి, (ప్రభాతవార్త, మార్చి) 16

గ్రామాల్లో వానరుల గుంపు అధికం కావటంతో ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు ఇళ్లలో సామానులు ఎత్తుకపోవడంతో పాటు మను షులపై దాడులకు పాల్పడటం వంటివాటితో ప్రజలు హడలెత్తుతున్నారు ఇంటిపై పెంకులు డిష్ వైర్లు ఇంటిలోని వంట సామాగ్రిని ధ్వంసం చేస్తూ ఏకంగా మనుషులపై దాడులకు దిగుతు న్నాయి. ఇటీవల కోతుల బారిన పడి గాయాల పాలైన వారు పదుల సంఖ్యలో ఉన్నారు. ప్రజలు ఏ మాత్రం ఆదమరిచినా ఇంట్లోని వస్తువులన్నీ



చిందర వందర చేస్తూ మనుషుల చేతుల్లో సంచికానీ, పిల్లల చేతుల్లో ఏవైనా తినుబండారాలు కనిపిస్తే ఒక్కసారిగా మీద పడి



లాక్కుంటున్నాయి. సింగరేణి మండలంలోని మాదారం,పేరుపల్లి, కారేపల్లి, గేటుకారేపల్లి, ఉసిరికాయలపల్లి పంచాయతీలతో పాటు అనేక గ్రామాలలో కోతుల బెడద తీవ్రంగా ఉంది. చిరు వ్యాపారులకు కంటి మీద కునుకులేకుండా చేస్తు న్నాయి. వీరు విక్రయించే కిరాణా వస్తువులు, వివిధ రకాల పండ్లను అమాంతం ఎత్తుకుని పోతున్నాయి. వీటి బాధను భరించలేక కొంత మంది కిరాణా దుకాణం చుట్టూ ఇనపజాలీలు ఏర్పాటుచేసుకుని వ్యాపారాలు నిర్వహించుకుం టున్నారు. అడవుల్లో ఆహారం కొరత వల్ల గ్రామాల్లో చేరుతున్నాయి. ఇక మాధారం పంచాయతీని పరిశీలిస్తే విపరీతమైన చెట్లు



ఉండటం వల్ల వేలాది కోతులు గ్రామాల్లో తిరుగుతూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. రైతుల పరిస్థితి కోతుల బెడదతో అగమ్యగో చరంగా మారింది. మొక్కజొన్న, పెసర, ఇతర పైర్ల కాపలాకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. కొందరు రైతులు కుక్కల అరుపులతో వాయిస్‌రికార్డ్ చేసి చేను చుట్టు అమర్చి పైర్లకు రక్షణ కల్పించు కుంటున్నారు. గ్రామాల్లో విపరీతంగా పెరిగిన కోతులను నియంత్రించటంలో పంచాయతీలు పట్టించుకో వడం లేదనే విమర్శలు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుని కోతుల బెడద నివారించాలని కోరారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు

వైరా, మార్చి16,(ప్రభాతవార్త):

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ సెంటర్‌లో రామాలయం ప్రక్కన ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి లయన్స్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ నేటి యువతకు అమరజీవి పొట్టి శ్రీరాములు ఆదర్శప్రాయుడని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువత అన్ని



రంగాల్లో రాణించాలని అన్నారు. పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు అని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలర్పించిన ఉన్నతమైన వ్యక్తి అని అన్నారు. భాషా ప్రయుకనత రాష్ట్రాలు ఏర్పాటుకు విశేష కృషి చేసిన మహా పురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, ఆర్యవైశ్య మహిళా సంఘం మండల అధ్యక్షురాలు రాయల అన్నపూర్ణ, గజ్జల మణి, రాయల విజయలక్ష్మి, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, వనమా వెంకటేష్, గజ్జల కృష్ణమూర్తి, యండ్రపుడి శంకర్‌రావు, తెల్లాకుల సందీప్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత ప్రయాణానికి ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణించాలి

వైరా, మార్చి16,(ప్రభాతవార్త):

సురక్షిత ప్రయాణానికి ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణించి గమ్యం చేరుకోవాలని మధిర డిపో మేనేజర్ దేవదానం అన్నారు. గురువారం వైరా బస్టాండ్‌లో జరిగిన ప్రజల వద్దకు ఆర్‌టిసి కార్యక్రమంలో పాల్గొనగన్న దేవదానం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా ఆర్‌టిసిని ప్రజల ముందుకు తీసుకొస్తుందని, 1 నుండి 10 తరగతి చదివే 18 సంవత్సరాల బాలికలకు, 1 నుండి 7 తరగతి చదివే 12 సంవత్సరాలలోపు బాలురకు ఉచితంగా, వికలాంగులకు 50% రాయితీతో బస్‌పాస్‌లు అందిస్తున్నామని చెప్పారు. వివాహ శుభకార్యాలకు బస్సులు బుక్ చేసుకున్న వారికి 10% రాయితీని జూన్ 30 వరకు కల్పిస్తున్నామని అన్నారు. సుశిక్షుతులైన డ్రైవర్లచే నడపడుతున్న ఆర్‌టిసిలో ప్రయాణం అమ్మ ఒడిలో ఉన్నట్లు ఉంటుందని అన్నారు. కావున



ప్రతిఒక్కరూ ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించ కుం డా కేవలం ఆర్‌టిసి బస్సుల్లో మాత్రమే ప్రయాణించి ఆర్‌టిసిని ఆదరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా స్టేషన్ మేనేజర్ ఏవి.లూ, జీఆర్.రెడినడ, ఏడిసి హనుమంతరావు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్స్



వైరా, మార్చి16,(ప్రభాతవార్త):

వైరా లయన్స్ కంటి హాస్పిటల్ నందు కంటి హాస్పిటల్ చైర్మన్ పాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఉచితంగా ఏడుగురు నిరుపేదలకు కంటి ఆపరేషన్స్ నిర్వహించారు. కోనపోతు చిట్టెమ్మ, రేపాకుల పద్మావతి, కందుకూరి సుగుణ, ఇస్లామత్ రాములు, బానోతు మారోని, తాటి కోటమ్మ, భూక్యా లక్ష్మీలకు వైరా కంటి హాస్పిటల్‌లో హాస్పిటల్ నిర్వాహకులు వుండ్రు శ్యామ్‌బాబు పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఆపరేషన్స్‌లు చేశారు. కంటి వెలుగును ప్రసాదించిన మాకు డాక్టర్ కాపా మురళీకృష్ణకు వారు రుణపడి ఉంటామని తెలియజేశారు. ఉచితంగా కంటి ఆపరేషన్స్ నిర్వహించడం పట్ల లయన్స్ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన రామ్మూర్తి నాయక్



వైరా, మార్చి16,(ప్రభాతవార్త):

వైరా మున్సిపాలిటీ పరిధిలోని రేచర్ల లైన్ నందు కంటి ఆపరేషన్ చేయించుకున్న కంభంపాటి సాంబయ్యని వైరా నియోజకవర్గ టిపిసిసి సభ్యులు ధారావత్ రామ్మూర్తి నాయక్ పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కొనిసిన రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న రేచర్ల రాఘవమ్మను, రేచర్ల విశ్వనాధంను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్ల రంగారావు, కట్ల సంతోష్, రేచర్ల రాములు, కట్ల నాగరాజు, కట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## బండరాళ్లతో రహదారి మూసివేత

### -పోలీసులను ఆశ్రయించిన బాధితుడు



కారేపల్లి, (ప్రభాతవార్త, మార్చి) 16

ఇళ్లకు వెళ్లే డొంకదారిని బండరాళ్లతో మూసివేసాడని ఆరోపిస్తూ బాధితుడు పోలీసులను ఆశ్రయించిన సంఘటన కారేపల్లి మండలంలో చోటుచేసుకుంది. సింగరేణి మండలం బాగ్యనగర్ తండా పంచాయతీ సామ్యాతండాకి చెందిన భూక్యా రూప్లా వద్ద నుండి గుగులోతు డస్లీ పది కుంటల భూమిని కొనుగోలుచేసారు ఎన్నో సంవత్సరాలుగా ఆ డొంక దారిన రూప్లాకుమారుడైన లచ్చు,భూక్యా య అశోక్ ఇళ్లకు వెళ్లే దారిని బండరాళ్లతో మూసివేసి ఆ దారిని వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. పంచాయతీ ఈ రహదారి మార్గంలో మరం పోసారు. దీనికి సంబందించి గుగులోతు డస్లీ కుమారుడు రమేష్ మాట్లాడుతూ నేను కొనుగోలు చేసిన భూమిలో ఇళ్లను ఏర్పాటుచేసుకుని 60 సంవత్సరాల నుండి నివసిస్తున్నట్లు చెప్పారు. అప్పటినుండి ఇదే దారిలో నడుస్తున్నామని తెలుపుతూ భూక్యా లచ్చు అశోక్‌లు రహదారిని ఆక్రమించి తమను తమ దారిగుండా వెళ్లకుండా బండరాళ్లు పెట్టినట్లు తెలిపారు. మాకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరుతూ కారేపల్లి పోలీసుస్టేషన్‌లో గుగులోతు రమేష్ పిర్యాదు చేసారు. గుగులోతు లచ్చు,. అశోక్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామారావు తెలిపారు

## ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి : ఎపిడి శ్రీదేవి



కారేపల్లి, (ప్రభాతవార్త, మార్చి) 16

గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీపనుల్లో కూలీల సంఖ్య పెంచాలని ఎపిడి శ్రీదేవి అన్నారు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఈజిఎస్ సిబ్బందితో ఎంపిడివో చంద్రశేఖర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఎపిడి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు సంబందించి పనులను వేగవంతం చేసే క్రమంలో కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. నర్సరీలలో మొక్కల ఎదుగుదలకు సంబందించి చర్యలు చేపట్టాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా ఉపాధి హామీ పనులు నిర్వహిస్తూ సంబంధిత పనులను పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు నర్సరీలలో మొక్కల పెంపకం పట్ల నిర్లక్ష్యం వహించరాదని ప్రతి రోజు వేసవిలో నీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. జాబ్‌కార్డు హోల్డర్లకు వందరోజుల పనిదినాలు కల్పించే క్రమంలో సరైన చర్యలు చేపట్టాలన్నారు.

## పూర్ణకంటిని పరామర్శించిన నీతోడు మనోహర్

వైరా, మార్చి16,(ప్రభాతవార్త): వైరాకు చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు పూర్ణకంటి రామారావును నీతోడు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు నందిగామ మనోహర్, సభ్యులు వల్లెపు రాము పరామర్శించారు. ఇటీవల కంటి సమస్యతో బాధపడుతుననన రామారావు కంటి ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలిసి వైరాలోని 8వ వార్డులో ఆయన స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. త్వరలో పూర్తి ఆరోగ్యం పొంది ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు పూర్ణకంటి రామారావును కోరారు.

# చివరి భూములకు చేరిన సాగర్ జలాలు

## - ఎట్టకేలకు ఎమ్మెల్యే కృషితో ఆయకట్టుకు అందిన నీరు -ఆనందోత్సవాలలో రైతులు



సత్తుపల్లి, మార్చి 16, ప్రభాతవార్త: సత్తుపల్లి, కల్లూరు డివిజన్ పరిధిలోని వేసంగి వరి లక్ష ఎకరాలలో సాగు చేసిన రైతులకు గత 15 రోజుల నుంచి నీరందక పంటలు ఎండి పోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. నీటి పారుదలశాఖ అధికారుల సమన్వయ లోపం వల్ల సాగర్ జలాలు చివరి భూములకు నీరందించడంలో జాప్యం చేయడం వల్ల వరి పొలాలు ఎండి నెర్రలు బారాయని, వేలాది రూపాయలు పెట్టుబడులు పెడితే పంటలు ఎండిపోయే స్థితికి వచ్చాయని మాక ఆత్మహత్యలే శరణ్యమని ఎమ్మెల్యే సండ్ర దృష్టికి రైతులు తీసుకురావడం జరిగింది. కల్లూరు డివిజన్ పరిధిలో కల్లూరు, తల్లా డ మండలాల్లో 60వేల ఎకరాలలో, సత్తుపల్లి డివిజన్‌లో పెనుబల్లి, వేంసూరు మండలాల్లో దాదాపు 40 వేల ఎకరాలలో రైతులు వేసంగి వరి పంటలను సాగు చేశారు. ఈ ఆయకట్టుకు 1500 క్యూసెక్కుల నీరు సాగర్ జలాల నుంచి వస్తే పుష్కలంగా చివరి భూములకు వరకు అందుతాయని ఇంజనీరింగ్ అధికారుల లెక్కలు చెబుతున్నాయి. నిన్నటి మొరకు 800 మరియు 700 క్యూసెక్కుల నీరు రావడంతో పై రెండు డివిజన్‌ల పరిధిలలోని డివిజన్‌లకు అక్కడక్కడే నీరందడం వల్ల చివరి భూముల వరకు నీరు రాకపోయేటప్పటికీ చివరి భూములన్నీ ఎండిపోయే పరిస్థితులున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత తక్కువ రావడానికి కారణం నీటి పారుదలశాఖ అధికారులతో ఏర్పడిన సమన్వయలోపం ఏర్పడటం వల్ల రైతులకు శాపంగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు పడుతున్న ఇబ్బందులను జిల్లా కలెక్టర్ గౌతమ్ మరియు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం స్పందించి వెంటనే రాష్ట్ర జలవనరులశాఖ చీఫ్ ఇంజనీర్ నాగేంద్ర కుమార్ ఎమ్మెల్యే సండ్ర, తన సిబ్బందితో మరియు కలెక్టర్ కల్లూరు డివిజన్‌లోని వంట పొలాలను స్వయంగా పరిశీలించడం జరిగింది. పంట పొలాలు ఎండి పోతున్న వాస్తవాన్ని గమనించి చీఫ్ ఇంజనీర్ నాగేందర్ ఖమ్మంలోనే గత మూడు రోజుల పాటు ఉండి కింది స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి సాగర్ జలాలను పైన తెలిపిన డివిజన్‌లలోకి విడుదల చేయడం జరిగింది. బుధ, గురువారాలలో సాగర్ నుంచి 2100 క్యూసెక్కుల నీరు రావడంతో కల్లూరు డివిజన్‌లో 80 శాతం భూములకు సాగునీరందగా, సత్తుపల్లి డివిజన్‌లో చివరి భూములకు గురువారం పూర్తి స్థాయిలో చేరుకున్నాయని నీటిపారుదల ఇఈలు లక్ష్మీనారాయణ, శ్రీనివాసరెడ్డిలు తెలిపారు. చివరి భూములకు నీరందడంతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నీటిపారుదల శాఖ ఇఈ శ్రీనివాసరెడ్డితో సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు ఇఈలు మరియు న్న, రామారావు, వెంకటేశ్వరరావు చివరిపొలాలను పరిశీలించారు. చివరిభూముల వరకు ప్రతి ఎకరాకు నీరు అందించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే సండ్ర ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు. నీరు సకాలంలో అందించినందుకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రా సరిహద్దు అయిన కుంచపర్తి వద్ద సాగర్ జలాలకు అడ్డు కట్టవేయడం జరిగిందని పంటలు ఎండి పోకుండా రైతులందరికీ నీరందిస్తామని గురువారం ప్రభాతవార్తతో ఇఇ శ్రీనివాసరెడ్డి చెప్పారు.




### బాబా సన్నిధిలో మొక్కులు చెల్లించిన డా.మట్టా దంపతులు



సత్తుపల్లి, మార్చి 16, ప్రభాతవార్త: పట్టణ శివారులోని జేవీఆర్ పార్కుకు ఎదురుగా వేంచేసి యున్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం డా.మట్టా దయానంద్, డా. రాగమయి దంపత తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

గురువారం బాబా ఆలయంలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ అడపా సాయి కృష్ణ ప్రసాద్, కమిటీ బాధ్యులు దోసపాటి రాజా, మొరిశెట్టి శివ తదితరులు పాల్గొన్నారు. రాత్రి బాబాకు పల్లకి సేవ నిర్వహించారు.

### కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



తల్లాడ, మార్చి 16, ప్రభాతవార్త: కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు కోరారు. గురువారం మండల పరిధిలోని తెలగారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం సర్పంచ్ తేళ్ళూరి కృష్ణయ్య, మాజీ సర్పంచ్ ముచ్చా మురళీధరరావుకు మండల వైద్యాధికారి డాక్టర్ రత్నమనోహర్ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించి, కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, పంచాయితీ కార్యదర్శి పడాల నరేంద్ర, ఆత్మ డైరెక్టర్ కేతినేని చలపతి, సాయినేని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### పిడమర్తి దిష్టిబొమ్మ దహనం



తల్లాడ, మార్చి 16, ప్రభాతవార్త: సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యపై పిడమర్తి రవి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల సండ్ర అభిమానులు, దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం పిడమర్తి రవి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ముద్దునూరు, అంబేద్కర్ నగర్ సర్పంచ్‌లు చింతల రేణుక అంబేద్కర్, వరపర్ల ఉదయ్, ఎక్కిరాల సుదర్శన్, సీనియర్ నాయకులు మోదుగు ఆశీర్వాదం, తేళ్ళూరి రఘు, పెద్దబ్బాయ్ పాల్గొన్నారు.

### ఇంటర్ ద్వితీయ పరీక్షలు ప్రశాంతం

వేకులపల్లి, ప్రభాతవార్త: వేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం లాంగ్వేజ్ పేపర్ 2 ప్రశాంతంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కల్పన గురువారం తెలిపారు. కళాశాలల్లో 127మందికి గాను 120మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని డిఎస్సీ ,పరీక్ష కన్వీనర్ బి. సులోచన రాణి, సిట్టింగ్ స్క్వాడ్ డి. నరసింహారావు పరిశీలించినట్లు తెలిపారు.

### చెరువును తలపిస్తున్న తల్లాడ ఆర్టిసి బస్టాండ్



తల్లాడ, మార్చి 16, ప్రభాతవార్త: తల్లాడ ఆర్టిసి బస్టాండ్ చిన్నపాటి వర్షానికే చెరువును తలపించింది. గురువారం రాత్రి కురిసిన వర్షానికి పట్టణంలోని వరద నీరంతా బస్టాండ్‌కు చేరటంతో నీళ్ళు బయటకు వెళ్ళే పరిస్థితి లేకపోవడంతో ఆవరణలోనే ఉండటంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అకాల వర్షానికే బస్టాండ్ ఈ పరిస్థితిలో ఉందంటే భవిష్యత్తులో భారీ వర్షాలకు బస్టాండ్ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో దీన్ని బట్టి అర్ధమవుతోంది. మధిర ఆర్టిసి డిఎం దృష్టి సారించి బస్టాండ్ ప్రాంగణంలో నీరు నిల్వలేకుండా చేసి, ప్రయాణీకులకు ఇబ్బందులు కలగకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### చేతనా ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం



తల్లాడ, మార్చి 16, ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్వచ్ఛంద కార్యక్రమాలను చేపడుతున్న చేతనా ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెనిగళ్ళ రవికుమార్‌ను తానా ఫౌండేషన్ సత్కరించింది. తెలుగు రాష్ట్రాల్లో వారు చేసిన వివిధ సేవా కార్యక్రమాలను తానా ఫౌండేషన్ కొనియాడుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో తానా ప్రతినిధులు సతీష్ వేమన, రామ్ చౌదరి, సాయి సుధ, రేణుక వెనిగళ్ళ తదితరులు పాల్గొన్నారు.

### కళ్యాణ లక్ష్మీ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి, మార్చి 16, ప్రభాతవార్త: వేంసూరు మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా వివాహమైన వధువులైనటువంటి లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ పథకం చెక్కులను గురువారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పంపిణీ చేశారు. చెక్కులతో పాటు ఎమ్మెల్యే సొంత ఖర్చులతో ఆడపడుచులకు చిరు కానుకగా చీరలను బహుమతిగా అందజేశారు. అలాగే జీవో నెంబర్ 58,59 ప్రకారం పేదల ఇళ్లకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, గొర్ల సంజీవరెడ్డి, సర్పంచ్ ఫైజుద్దీన్, వేంసూరు ఎంపిటీసీ నాయుడు, వెంకటేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె. రహీం, బీఆర్ఎస్ పార్టీ వేంసూరు కార్యదర్శి రామాల మోహన్‌రావు, మండల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

### విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే



సత్తుపల్లి, మార్చి 16, ప్రభాతవార్త: వేంసూరు మండలం అడసర్లపాడు గ్రామం, ఎస్సీ కాలనీకి చెందిన ఒ నిరుపేద విద్యార్థిని పరిగడుపు అంజలిని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ పరిగడుపు అంజలి ఈ ఏడాది జరిగిన నీట్‌లో ప్రతిభ కనబరిచి మెడిసిన్‌లో సీటు సాధించిందని, అంజలి చిన్నప్పటినుంచి ప్రభుత్వపాఠశాలలో విద్యనభ్యసించి నీట్‌లో కూడా తన ప్రతిభను కనబరిచి మెడిసన్‌లో సీటు సాధించడం పట్ల విద్యార్థి తల్లిదండ్రులకు మరియు విద్యార్థి అంజలికి ఎమ్మెల్యే సండ్ర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండలం బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి కృషి చేయాలి

*నిడమనూరు, మార్చి 16 ప్రభాతవార్త*

ప్రజాప్రతినిధులు, అధికారులు సమ న్వయంతో కలిసి మండల అభివృద్ధికి పాటుపడాలని ఎంపిపి బొల్లం జయమ్మ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సమావేశానికి పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు గైర్హాజరు కావడంతో సభ నామమాత్రంగా జరిగింది. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు నివేదికలు చదివి వినిపించారు. అనంతరం డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకొకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరైతే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పలువురు సభ్యులు కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డిని మండల సభలో ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ప్రమోద్‌కుమార్, తహసీల్దార్




ప్రమీల, వైస్ ఎంపిపి బైరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపిటిసి యాదయ్య, ఇంచార్జి సాయి ప్రసాద్, ఏవో ముని కృష్ణయ్య, ఎంఈవో బాలు శ్రీనివాస్, ఎంపిటిసి లక్ష్మీవెంకట్‌రెడ్డి, అండాలు, రాంబాబునాయుడు, నాగేంద్ర నారాయణ, సుగుణమ్మ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వలస కార్మికునికి ఆర్థిక సహాయం

*నార్కట్‌పల్లి, మార్చి 16 ప్రభాతవార్త*

బ్రతుకు తెరువుకోసం ముంబయికి వెళ్ళి వలస కార్మికునిగా జీవనం గడుపుతున్న ఈదులూరి వాసికి ఆర్థిక సహాయం చేసిన మహారాష్ట్ర నాయకులు. వివరాలలోకి వెళ్లగా ఈదులూరు వాసి చింత బాబు జీవనోపాధి కొరకు కార్మికునిగా ముంబైలోని మలాడ్ ఈస్ట్ అప్పాపాడ ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. కానీ 3 రోజుల క్రితం గ్యాస్ సిలిండర్ పేలి ఈ ప్రాంతం మొత్తం కాలి బూడిదయ్యింది. విషయం తెలుసుకున్న అదాని ఎలెక్ట్రిసిటీ స్థానీయ లోకధికార్ సమితి కార్యదర్శులు మరియు స్థానీయ లోకాధికార్ మహాసంఘ్ ఉపాధ్యక్షుడు ప్రదీప్ బోర్కర్ వారికి రూ.3000 ఆర్థిఖ సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట సమితి కార్యదర్శి గోవింద్ గన్వే పాల్గొన్నారు.



## కంటి అద్దాల పంపిణీ

*ఆలేరు, మార్చి 16, ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణ కేంద్రంలో సంఘమిత్ర సేవాసమితి ఆధ్వర్యంలో గత డిసెంబర్‌లో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి అద్దాలు అవసరమైన లబ్ధిదారులకు అద్దాలు అందజేశామని సంఘమిత్ర సేవా సమితి వ్యవస్థాపక అద్యక్షులు బోట్ల సంపత్ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోట్ల సంతప్ సేవలను కొనియాడారు. 70 మందికి అద్దాల పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అద్యక్షులు బడుగు జహంగీర్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమిటీకారి కృష్ణ, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేస్, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు కల్లెం రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



*ఆత్మకూర్‌ఎస్, మార్చి 16, ప్రభాతవార్త:*

ఆత్మకూర్‌ఎస్ మండలం బొప్పారం గ్రామానికి చెందిన విద్యా కమిటీ చైర్మన్ చెక్కల వీరభద్రం తండ్రి రామస్వామి ఇటీవల గుండెపోటుతో స్వర్గస్తులైనారు. గురువారం బొప్పారం గ్రామానికి వెళ్లిన రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి వీరభద్రం ఇంటికి వెళ్లి రామస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపంను తెలియజేశారు. మంత్రి వెంట గోపగాని వెంకట్‌నారాయణ గౌడ్, చంద్రారెడ్డి, కొనతం సత్యనారాయణరెడ్డి, తూడి నర్సింహరావు, ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



*అర్వపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సాంస్కృతిక సారది జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. గురువారం మండల పరిదిలోని సీతారాంపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వెలుగుతో పాటు ఇతర సంక్షేమ పథకాలపై ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు.

## మండలంలో వడగళ్ల వాన



*మర్రిగూడ, మార్చి 16 ప్రభాతవార్త*

ఈదురుగాలులు, వడగళ్లు, ఉరుములు, మెరుపులతో గురువారం మండలాన్ని అతలాకుతలం చేసింది. ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో మండలంలో భారీ వర్షం కురవడంతో పలు గ్రామాలు అతలాకుతలమయ్యాయి. పొట్టకొచ్చిన వరి పొలాలు, మామిడి, బత్తాయి, నిమ్మ తోటలు ధ్వంసం అయ్యాయి. ఏడాదిలో పత్తి పంట ధర లేకపోవడం, అకాల వర్షాల వల్ల పంటలు నాశనమవడంతో మండలంలోని రైతులు దిగాలు పడ్డారు. సంబంధిత అధికారులు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి నివేదికలను తయారు చేసి నష్టపరిహారం అందించే విధంగడా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.




## జన చైతన్యయాత్రను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, మార్చి 16 ప్రభాతవార్త:*

బిజెపి మతోన్మాద, కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రాజారామ్‌పేట గ్రామం నందు గ్రామ సిపిఎం పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జన చైతన్యయాత్ర వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కేవి రామిరెడ్డి మాట్లడుతూ రాష్ట్రంలో ఈ నెల 17వ తేదీ నుంచి 29వ తేదీ వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జన చైతన్యయాత్ర నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ నెల 17వ తేదీన వరంగల్ లో జన చైతన్యయాత్ర ప్రారంభమౌతుందన్నారు. ఈ నెల 25వ తేదీన నేలకొండపల్లి నందు జన చైతన్యయాత్ర బహిరంగసభ జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ బహిరంగసభకు అధిక సంఖ్యలో ప్రజలు, రైతులు, కూలీలు ప్రజాస్వామ్యవాదులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాజారామ్‌పేట గ్రామ సిపిఎం కార్యదర్శి ముకరాల నరసింహరావు, నాయకులు పోతనబోయిన పెరుమాళ్ళు, కంటు పుల్లయ్య, నాగమ్మ, వీరబాబు పాల్గొన్నారు.





## వికలాంగులకు బెడ్ షీట్స్, ఫ్రూట్స్ పంపిణి

*నేలకొండపల్లి, మార్చి 16 ప్రభాతవార్త:*

వాసవి క్లబ్ వనిత భక్తరామదాసు, వాసవి క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో గురువారం నేలకొండపల్లి నందు అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ వనిత భక్తరామదాసు ఆధ్వర్యంలో వికలాంగులకు బెడ్ షీట్స్, చిన్నపిల్లలకు డైపర్స్, ఫ్రూట్స్ పంపిణీ చేసారు. అలాగే, స్దానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు వాసవి క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో విద్యార్ధులకు వాసవి క్లబ్ వారి నోట్‌బుక్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వనిత భక్తరామదాసు క్లబ్ అధ్యక్షురాలు దోసపాటి ఉషారాణి, కార్యదర్శి చారుగుళ్ళ స్వాతి, కోశాధికారి దోసపాటి కళ్యాణి, రీజియన్ చైర్మన్ దోసపాటి చంద్రశేఖర్, జోన్ చైర్‌పర్సన్ కొత్త కరుణ, వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షుడు కొత్త సోమశేఖర్, జోన్ చైర్‌పర్సన్ షరాబు పవన్‌కుమార్, కార్యదర్శి పసుమర్తి శ్రీనివాస్, కోశాధికారి దేవరశెట్టి కృష్ణసిద్దార్ధ, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## భారీగా తరలి వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు

*నేలకొండపల్లి, మార్చి 16 ప్రభాతవార్త:*

సిఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క ఆదిలాబాద్ జిల్లా పిప్పరి నుండి చేపట్టిన హథ్ సే హథ్ జోడో పాయాత్రలో పాల్గొనేందుకు గురువారం నేలకొండపల్లి నుంచి టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,

# రేబిస్ వ్యాధి రహితంగా రూపుదిద్దాలి

**- సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**



**ఖమ్మం, మార్చి 16 ప్రభాతవార్త:** రేబిస్ వ్యాధిరహిత ప్రాంతాలుగా చేయడమే మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల బాధ్యత అని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో జంతు జనన నియంత్రణ కేంద్రాలు, కుక్కల స్టెరిలైజేషన్‌లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీధి కుక్కల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కుక్కలు దాడికి యత్నించినప్పుడు భయపడి పరుగెత్తకుండా ఎదురు నిలబడాలని, చిన్న పిల్లలను ఒంటరిగా కుక్కల గుంపు వద్దకు వెళ్లకుండా నిరోధించాలని అన్నారు. కుక్క కరిచిన చోట వెంటనే సబ్బుతో గట్టిగా నొక్కి కడగాలని, సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి రేబిస్ వ్యాధి నిరోధక టీకా వేయించుకోవాలని విద్యార్థులకు, ప్రజలకు తెలపాలని, కుక్కల బారిన పడకుండా తీసుకోవాల్సిన రక్షణ చర్యలు, జాగ్రత్తలపై స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా పాఠశాలలు, కళాశాలలు మార్కెట్లు, ఫంక్షన్‌హాళ్లు, రెస్టారెంట్లు వద్ద కుక్కల పట్ల జాగ్రత్త చేసే చేయకూడని పనులకు సంబంధించి రూపొందించిన పోస్టర్ల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. జంతు జనన నియంత్రణ ఖమ్మం పట్టణంలని ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌లో చేపట్టడం జరుగుతుందని, ఇప్పటికి 3,568 కుక్కలకు ఆపరేషన్లు చేసినట్లు తెలిపారు. మిగతా మున్సిపాలిటీలు, మేజర్ గ్రామ పంచాయతీల్లో భవనాలు గుర్తించి నెలాఖరులోగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, వచ్చే నెల నుండి ఆపరేషన్లు నిర్వహించేలా చూడాలని, ఆరునెలల్లో జిల్లాలోని కుక్కలకు వందశాతం ఆపరేషన్లు చేపట్టేలా లక్ష్యం పెట్టుకోవాలని ఆయన సూచించారు. వీధి కుక్కల బెడదను దృష్టిలో ఉంచుకొని చికెన్, మటన్ షాపులు, ఫంక్షన్ హాళ్ల నుండి వచ్చే వ్యర్థాలను బయట వేయకుండా ఏజెన్సీ నిర్వాహకులు తీసుకుపోయేలా పర్యవేక్షించాలని, పార్కులు తదితర ప్రదేశాల్లో కుక్కల కొరకు తొట్టెలు ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రులు ప్రాంతాల వారీగా కుక్కకాటు కేసులు నమోదు వివరాలు సమర్పించాలని, ఎక్కువ కేసులు వచ్చిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రి, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ అందుబాటులో ఉందని, వీధి కుక్కల సంబంధిత ఫిర్యాదులకు ఖమ్మం నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ 6301859174, 7901298265 నంబర్లను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధికా గుప్తా, జెడ్పీసీఈవో వి.వి. అప్పారావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వేణు మనోహర్, జిల్లా వైద్యారోగ్య అధికారిణి డాక్టర్ బి. మాలతి, డీఆర్డీవో విద్యాచందన, జిల్లా సంక్షేమ అధికారిణి సంధ్యారాణి, డివిజనల్ పంచాయతి అధికారులు పుల్లారావు, ప్రభాకర్‌రావు, మున్సిపల్ కమీషనర్లు రమాదేవి, సుజాత, అనిత తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

**- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**- 35 కేంద్రాల్లో 8542 మంది హాజరు**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 16 – ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 35 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. నిమిషం నిబంధన అమలు చేయడంతో విద్యార్థులు అందరూ సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. ఉదయం 8 గంటల నుంచే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడంతో సిబ్బంది వారిని పరిశీలించి





అనుమతించారు. మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా చర్యలు తీసుకున్నారు. జనరల్‌లో 7131 మంది, ఒకేషనల్‌లో 1965మంది కలిపి మొత్తం 9096 మంది పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా, జనరల్‌లో 6716 మంది, ఒకేషనల్‌లో 1826 మంది కలిపి 8542 మంది హాజరయ్యారు. 554 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. విద్యార్థుల కోసం తాగునీటి వసతిని కల్పించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో వంద మీటర్ల వరకు 144 సెక్షన్ అమలు చేశారు. జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ సులోచనారాణి పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.



## గాంధీపథం ఆధ్వర్యంలో క్రికెటర్ త్రిషకు సన్మానం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 16 – ప్రభాతవార్త:** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఆణిముత్యం గొంగడి త్రిషకు గాంధీపథం జిల్లా కన్వీనర్ చింతలచెర్వు గెర్షోమ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ ఈస్ట్ మారేడ్‌పల్లిలో ఉన్న త్రిష నివాసంలో అండర్ 19 ఉమెన్స్ టీ 20 వరల్డ్ కప్ 2023 ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన త్రిషను వారు అభినందించారు. శాలువా కప్పి సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అదే విధంగా అంతర్జాతీయ షటిల్ క్రీడాకారిణి, ఉమెన్స్ కాలేజీ పీడీ సావిత్రి వాట్సాప్ వీడియోకాల్ ద్వారా గ్రీటింగ్స్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రిష తల్లి మాధవి, గాంధీపథం కన్వీనర్ గెర్షోమ్, జ్ఞాన వినోదిని, అనూష, ఎర్నెస్ట్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ సెకండియర్ పరీక్షలు

**- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ మధుసూదన్**

**- మొదటిరోజు 569 మంది విద్యార్థులు గైర్హాజరు**



**ఖమ్మం విద్యావిభాగం, మార్చి 16 ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రశాంతంగా జరుగుతున్నట్లు అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన అన్నారు. గురువారం జిల్లాలో 13,680 మంది జనరల్ విద్యార్థులకు గాను 13,240 (96.78%) మంది విద్యార్థులు హాజరు అయ్యారని, 440 (3.22%) మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని అన్నారు. 2,091 మంది ఒకేషనల్ విద్యార్థులకు గాను 1,962 (93.83%) మంది విద్యార్థులు హాజరు కాగా 129 (6.17%) మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని మొత్తం 15,771 మంది విద్యార్థులకు గాను 15,202 (96.39%) మంది హాజరై పరీక్షలు వ్రాయగా 569 (3.61%) మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఎక్కడా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని అన్నారు. ఈ సందర్భంగా ఇల్లందు క్రాస్‌రోడ్, ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాల ఎదురుగా గల శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో పరీక్ష నిర్వాహణ సరళిని క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. త్రాగునీరు, టాయిలెట్స్, గదుల్లో ఫర్నీచర్, ఫ్యాన్లు, లైటింగ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. నియమ నిబంధనల మేరకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



## రూరల్‌లో తమ్మినేని విస్తృత పర్యటన

**ఖమ్మం రూరల్, మార్చి 16 ప్రభాతవార్త:**



సీపీఎం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గురువారం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా బారుగూడెం గ్రామంలో ఇటీవల మృతిచెందిన మాజీ ఎంపీటీసీ బొడ్డు చిన్న లక్ష్మయ్య సంతాప సభలో పాల్గొని ప్రసంగించారు. అదేవిధంగా కాచిరాజుగూడెం, రేగుల తండా, తల్లంపాడు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి సంద్ర ప్రసాద్, నాయకులు సుదర్శన్‌రెడ్డి, మోహన్‌రావు, తిరుమలయ్య, వెంకట రమణ, వెంకటేశ్వర్‌రావు, ఉపేందర్, నరేష్, వెంకటేశ్వర్లు, సీతారా మిరెడ్డి, శ్రీనివాసరావు, నాగయ్య, రామయ్య, ప్రకాష్ పాల్గొన్నారు.

# పకడ్బందీగా సాగునీటి సరఫరా చేపట్టాలి

**- కలెక్టర్ వి.పి. గౌతమ్**

ఖమ్మం, మార్చి 16 ప్రభాతవార్త:

జిల్లాలో పంట నష్టం వాటిల్లకుండా పకడ్బందీగా సాగునీటి సరఫరా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నెస్పీ ద్వారా సాగునీటి సరఫరాపై నీటిపారుదల, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టిపెట్టి నీటి విడుదలపై కార్యాచరణ సమర్పించాలన్నారు. బీబీసీ క్రింద ఎక్కువగా ఆరుతడి పంటలు ఉన్నాయని, ఈ పంటలకు ఇప్పటికే నాలుగు నుండి ఐదు తడులకు నీరందించామన్నారు. బోనకల్ మండలం నారాయణపురం, ఆళ్లపాడు, గోవిందాపురం గ్రామాల్లో పంట పాక్షికంగా దెబ్బతిన్నదని నష్ట నివారణకు నీళ్ల విడుదల చేయాలని, చివరి ఆయకట్టుకు నీరందేలా చర్యలు తీసుకోవాలని, సెక్టార్ల వారీగా ప్రణాళిక చేపట్టాలన్నారు. అదేవిధంగా సత్తుపల్లి, తల్లాడ, వైరా తదితర ప్రాంతాలకు నీరందించిచామని,



పంట కోతకు వచ్చిన ప్రాంతాలు, ఎంతమేర విస్తీర్ణం పూర్తి వివరాలతో వ్యవసాయ శాఖ నివేదిక ఇవ్వాలని, ఆ నివేదికను బట్టి నీటి సరఫరా అవశ్యకతను గుర్తించి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రైతులు ఆందోళన చెందకుండా నీటిపారుదల, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, నీటిపారుదల సిఈ శంకర్ నాయక్, ఎస్ఈలు ఆనంద్ కుమార్, నర్సింగరావు, ఈఈలు శ్రీనివాసచారి, వెంకటేశ్వర్లు, అనసీయ, రామకృష్ణ, వ్యవసాయశాఖ ఏడీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నాం ఆదుకోండి

**-ఒక్క నిరుపేద కుటుంబం వేడుకోలు**

**-రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మధు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై ఆ కుటుంబం ఎంతో ఆవేదన చెందుతున్న వైనంపై వివరాలు ఇలా ఉన్నాయి .. మండల పరిధిలోని దుమ్ముగూడెం గ్రామపంచాయతీలో ఉన్న ఆంధ్రకేసరి నగర్ గ్రామానికి చెందిన ఉప్పు మధు కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డు ప్రమాదం ఆ కుటుంబానికి ఎనలేని బాధలు తెచ్చిపెట్టింది. ఈ నెల 9వ తారీఖున మధు



ములకపాడు గ్రామసమీపంలో నడుకుంటూ వెళ్తుండగా ఒక ద్విచక్రవాహనం ఢీ కొట్టింది. దీంతో మధు రోడ్డుపై పడిపోగా తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని దుమ్ముగూడెం పీహెచ్‌సీకు తరలించి అనంతరం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. వైద్యులు అతడిని పరిశీలించిన అనంతరం ఖమ్మం ఆసుపత్రికి తరలించగా .. తలలో రక్తస్రావం అవుతుంది. వరంగల్ ఎంజీఎంకు తీసుకువెళ్ళాల్సిందిగా కుటుంబసభ్యులకు తెలిపారు. దీంతో క్షతగాత్రుడిని వరంగల్ ఎంజీఎంకు తరలించారు. తలలో తీవ్ర గాయమూ రక్తస్రావం జరిగిందని వైద్యులు ఆ కుటుంబానికి తెలిపి చికిత్సలు ప్రారంభించారు. రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబానికి రోడ్డు ప్రమాదం తీరని బాధలను తెచ్చిపెట్టింది. వైద్యచికిత్సలకు కనీస ఖర్చులు లేక మధు కుటుంబం ఎన్నో అవస్థలు పడుతుంది. మధుకు భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. తలపై జరిగిన గాయానికి శస్త్ర చికిత్సల అవసరం ఉంటుందని, అందుకు ఆర్థికంగా ఖర్చు అవుతుందని కుటుంబసభ్యులు దాతలను వేడుకుంటున్నారు. నిరుపేద కుటుంబానికి క్షతగాత్రుడి కుటుంబం దాతల సహాయాన్ని కోరుకుంటున్నారు. దాతలు స్పందించి 8179448829 నెంబర్‌కు సంప్రదించాల్సిందిగా ఆ కుటుంబం వేడుకుంటుంది.

# నాటిన ప్రతి మొక్కను బ్రతికించుకుందాం

**-పాకాల దుర్గాప్రసాద్**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో మొక్కలకు ఐరన్ ట్రీ గార్డ్స్ అమర్చే కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో గత 11 సంవత్సరాలుగా మొక్కలు నాటటమే కాకుండా వాటి సంరక్షణ కూడా బాధ్యతగా తీసుకుని గురువారం మొక్కలు నాటే ప్రదేశం ఎక్కడ ఉందా అనే వెతికే పరిస్థితి రావటం హర్షించదగ్గ విషయం అని, మొక్కల సంరక్షణలో భాగంగానే నాటిన మొక్కులకు ఐరన్ ట్రీ గార్డ్స్ అమర్చడం అందులో నేను భాగస్వామిని అవటం



చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలకు మా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలియజేసారు. అనంతరం గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు మాట్లాడుతూ.. ఈ సంవత్సరం గ్రీన్ భద్రాద్రి కార్యక్రమాలకు సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ సంవత్సరం ఆర్థికంగా సహకరించిన ప్రతి దాత పేరుపై ఐరన్ ట్రీ గార్డ్స్ అమర్చటం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి కోశాధికారి శ్రీరంగం సంపత్, గౌరవాధ్యక్షులు భోణాల సూర్య నారాయణ, భోగాల శ్రీనివాసరెడ్డి, బెల్లంకొండ రాంబాబు, గాదె మాధవ రెడ్డి, ఉమా శంకర్‌నాయుడు, తంగేటి కృష్ణ, విజయవాడ జ్యువెలరీ షాపు యజమాని ఇజ్జాడ ప్రభాకర్ (చిన్ని), పోతుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపుమేరకు పినపాక నియోజకవర్గంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం బూర్గంపమాడ్ మండలం సారపాకలో పార్టీ కార్యకర్తలు, నాయకులు మధ్య రాష్ట్ర పరిశీలకులు అజ్మీర రాజునాయక్, టిడిపి రాష్ట్ర పార్టీ పరిశీలకులు కొండపల్లి రామచంద్రరావులు, పార్లమెంట్ పరిశీలకులు లాంఛనంగా ప్రారంభించారు. పోటు రంగారావు టిఎన్టియుసి, నాయకులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎండి.ఇమామ్ రాష్ట్ర నాయకులు, వట్టం నారాయణదొర, పినపాక నియోజకవర్గం నాయకులు, ఐటీసీ టిఎన్‌టియుసీ కనకమెడల హరిప్రసాద్, పార్లమెంట్ కమిటీ నాయకులు వాసిరెడ్డి చలపతిరావు, ప్రేమ్ చంద్ వ్యాస్, కంచెటి వెంకటేశ్వరరావు, బూర్గంపహాడ్ టిడిపి మండల కోఆర్డినేటర్ తాళ్లూరు జగదీశ్వరరావు, టిఎన్ట ియుసీ నాయకులు జీవన్‌రెడ్డి, సంజీవరావు, రామచంద్రమౌళి, కుందేటి శ్రీనివాస్, అశ్వాపురం మండలం కోఆర్డినేటర్ తుళ్లూరు ప్రకాష్‌రావు, మణుగూరు మండల కోఆర్డినేటర్ దొడ్డి కృష్ణ, పినపాక మండల కోఆర్డినేటర్ ఫోటో వెంకటేశ్వర్లు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు ఉరుమిల్ల మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ప్రజాప్రతినిధులు

పినపాక (ప్రభాతవార్త):



మండల పరిధిలోని అమరారం గ్రామపంచాయతీలోని ఎన్ఆర్ఈజిఎస్ పథకం కింద పలు సిసిరోడ్‌లు మంజూరు కాగా స్థానిక సర్పంచ్ మోగిలిపల్లి నరసింహారావు, ఎంపీటీసీ కాయం శేఖర్ రోడ్లకు గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారవు మండలంలోని మారుమూల ప్రాంతాల ప్రజలు రహదారుల సౌకర్యం లేక ఇబ్బందులు పడుతుండగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి రహదారులు వెయిస్తున్నారని అన్నారు. మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాలకు ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రత్యేక దృష్టి సారించి రహదారులను మంజూరు చేయించడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రవివర్మ, ఆత్మకమిటీ చైర్మన్ పటేల్ భద్రయ్య, అమరారం ఉపసర్పంచ్ కొమరం రాంబాబు, బిఆర్ఎస్ నాయకులు, సీనియర్ నాయకులు బుల్లిబాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పొలిబోయిన నరేష్, కొట్టెం ప్రసాదన, వజ్జ దవరథం, వార్డ్ మెంబర్లు యాలం మల్లయ్య, తోలేం సాగర్, యాలం పెంటయ్య, కుర్సం రామ్మూర్తి, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో నుండి జనరల్ ఒకేషనల్ కలిపి మొత్తం విద్యార్థులు 260 మందికి 250 మంది 100% విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్ర సమీపంలో వంద మీటర్ల వరకు 144 సెక్షనన్ను అమలు చేశారు. నిమిసం నిబంధనప అమలు చేయడంతో ఉదయం 8 గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మోదీ దిష్టిబొమ్మ దగ్ధం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాలు మేరకు బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల యువజన అధ్యక్షులు గోనెల నాని ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ ప్రధాన కూడలిలో ఎంఎల్‌సీ కవితపై అసత్య ఆరోపణలు చేసి ఇడీ నోటీసులతో వేదిస్తున్న నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ సిరిపురపు స్వప్న, మండల నాయకులు జక్కం సుబ్రహ్మణ్యం, మాజీ జెడ్పిటీసీ సభ్యులు భూపల్లి నరసింహారావు, సాలయ్య, సానికొమ్ము రామచంద్రారెడ్డి, షాబీర్ పాషా, చెక్క నరసింహారావు, తోకల సతీష్, బాసిబోయిన గంగరాజు యాదవ్, కేసుపాక రమేష్, కేసుపాక బొందయ్య, మంద ప్రసాద్, గోడేటి సుధాకర్, ఐలపంగి ప్రసాద్, వెంకటేష్, సంతోష్, కుమ్మరపల్లి నాగరాజు, బర్ల సత్యనారాయణ, కన్నెపల్లి సతీష్, మేక పున్నం, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.